డాక్టర్లు నిర్దేశించిన ప్రకారం ఔషధాలు వేసుకోవాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ



నవతెలంగాణ-వరంగల్

డాక్టర్లు నిర్దేశించిన ప్రకారం ఔషధాలు వేసుకోవాలని వరంగల్ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకట రమణ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ వెంకట రమణ డీఎంహెచ్‌ఓ అధ్యక్షతన క్షయ వ్యాధి నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులకు క్షయ వ్యాధి రాకుండా కాపాడేందుకు బీసీజీటీగా ఇచ్చేవారని, ఇప్పుడు 2025 నాటికి ఈ వ్యాధి పూర్తిస్థాయిలో నిర్మూలించాలనే లక్ష్యంతో 18ఏళ్ల పైబడిన వారందరికీ బీసీజీ టీకా వేయాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ శాఖ నిర్ణయించినదన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా దీనిని అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దేశంలో తొలి విడత పలు రాష్ట్రాలలో ప్రారంభమైందన్నారు. 18ఏండ్లు నిండిన వారు తప్పని సరిగా ఈ టీకాను ఉపయోగించు కొని క్షయ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోషకాహారం లోపం ఉన్నవారు హెచ్ఐవీ, మధుమేహం, మద్యపానం, ధూమపానం వ్యాధులతో బాధపడుతున్న వారికి, పాలిచ్చే తల్లులకు, గర్భిణీ స్త్రీలు ఈ టీకాలు తీసుకోకూడదని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది ద్వారా తగిన నిర్ధారణ పరీక్షలు చేసుకుని, పాజిటివ్ అయితే వెంటనే డాక్టర్లు నిర్దేశించిన ప్రకారం ఔషధాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సుధీర్ సింగ్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా. ప్రకాష్, కన్స లైటెంట్ డా. విష్ణు పాల్గొన్నారు.



కోళ్ల ఫామ్ నిర్మాణ స్థలం పరిశీలన

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని పన్యా నాయక్ శివారులో నిర్మిస్తున్న ఈసీ(ఎన్విరాన్మెంట్ కంట్రోల్) పౌల్ట్రీ ఫామ్ నిర్మిస్తుండగా స్థానికులు అభ్యంతరం తెలుపుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. చుట్టుపక్క రైతులతో మాట్లాడి వారి వాంగ్మూలాని స్వీకరించారు. అనంతరం తహశీల్దార్, ఎంపీడీఓ విలేకరులతో మాట్లాడుతూ... ఈసీ కోళ్ల ఫామ్ నిర్మాణానికి సంబంధించిన అధికారులు అను మతులు ఇచ్చారనివివరించారు. కోళ్ల ఫామ్ నిర్మాణంపై స్థానికులు, చుట్టూ రైతుల నిర్ణయాలను సేకరించామని తెలిపారు. పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందిస్తున్నట్టు తెలిపారు. స్థానికులు సైతం సమన్వయం పాటించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నవారు అధికారులను సంప్రదించవచ్చని చెప్పారు. వారితో పాటు ఎంపీఓ తులా రాంమ్మోహన్, ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి, జీపీ కార్యదర్శి భూక్య మహేందర్ తదితరులు ఉన్నారు.



మహిళా చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-సంగెం

మండలంలోని వంజరపల్లి గ్రామంలో కావేరి గ్రామైక్య సంఘం సభ్యులకు బుధవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ పావని అవగాహన కల్పించారు. ఎక్కడా బాల కార్మికులు లేకుండా చూడాలని, 18ఏండ్లు పైబడిన వారికి మాత్రమే వివాహం చేయాలన్నారు. అంగన్‌వాడీ సేవలు, అనాథ పిల్లలు ఉంటే 1098 కాల్ సెంటర్‌కు ఫోన్ చేయండం, మహిళలకు ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా శిశుసంక్షేమ శాఖ సర్వీసులను, సైబర్ క్రైం నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణల గురించి తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ సిసి బొజ్జ సురేశ్, ప్రైమరీ స్కూల్ టీచర్ రామకష్ణ, పంచాయతీ సెక్రటరీ సతీష్,వీఓఏ జెండ వాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు వసంత, కార్యదర్శి సంధ్య, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-సంగెం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. బుధవారం పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా స్థానిక జెడ్పీఎస్ఎస్, గవిచర్ల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మండలంలోని అన్ని పాఠశాలలకు మౌళిక వసతులకుగాను రూ. కోటి50లక్షల నిధులను మంజూరీ చేయించారని అన్నారు. ఆ పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వేగంగా పూర్తి చేస్తున్నట్టు చెప్పారు. పాఠశాలల ప్రారంభం నాటికి యూనిఫాం అందించిన స్వయం సహాయక బృందాలను, సెర్ప్, డీఆర్డీఏ సిబ్బందిని అభినందించారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకుగాను ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని నీరటి నక్షత్రను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహమాన్, విక్రమ్ కుమార్, గవిచర్ల ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, సంగెం ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ కందకట్ల నరహరి అచ్చ నాగరాజు, ఏపీఎం కిషన్, ఏపీసీ చైర్‌పర్సన్ ప్రవళిక, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, తిర్మలాయపల్లి, కొత్తూరు, కొండూరు, వివిధ గ్రామాల్లో గురువారం మన ఊరు మన బడి పథకంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అయిత రామ్‌చందర్, ప్రధానోపాధ్యాయులు గారె కషమూర్తి, పద్మాలత పాల్గొన్నారు.

నెక్కొండ : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల ప్రగతికి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో అందిస్తున్న కార్పొరేట్ విద్యను విద్యార్థులకు అందించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ అన్నారు. పాఠశాలల పునఃప్రారంభాన్ని పురస్కరించుకుని నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో మండల అధికారులు విద్యార్థులకు పువ్వులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జాన్‌నాయక్ అధ్యక్షతన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఇఓ రత్నమాల, ఎంఎన్‌ఓ రవికుమార్, పాఠశాల చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు ఐలయ్య, భారతి, గంగాధర్, సీఆర్పీలు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : వర్ధన్నపేట మండలం లోని నల్లబెల్లి గ్రామంలో బుధవారం వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి,ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి ఉపాధ్యాయులు, అభివద్ధి కమిటీతో ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల అభివద్ధి కమిటీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పర్వతగిరిలో మండలంలోని ఇస్లావత్‌తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మొసిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హన్మకొండ జిల్లాలో..

312 టీచర్ పోస్టులు ఖాళీ


వచ్చే డీఎస్సీలో 73 పోస్టుల భర్తీ

పదోన్నతులతో 240 పోస్టుల భర్తీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో ఈ విద్యాసంవత్సరంలోనూ 312 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ప్రస్తుతం టీచర్ల పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుంది. నూతన విద్యాసంవత్సరం మంగళవారం నుండి ప్రారంభమైన విషయం విదితమే. జిల్లాలో మొత్తం 1,166 పోస్టులు మంజూరు చేస్తే ఇందులో ప్రస్తుతం 854 మంది టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. వచ్చే డీఎస్సీ ద్వారా 73 పోస్టులను భర్తీ చేయనున్నారు. పదోన్నతులతో 240 పోస్టులను నింపడానికి ప్రక్రియ కొనసాగుతుంది. ఈ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా ఈ నెల 23వ తేదీ నాటికి ముగియనుంది. ప్రస్తుతం 'బడిబాట' కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. గతంలో నియమించిన సర్వీస్ పర్సన్‌లను తొలగించారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనా నేటికీ సర్వీస్ పర్సన్‌లను భర్తీ చేయకపోవడంతో పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

హన్మకొండ జిల్లాలో ఇప్పటికీ 312 టీచర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యా బోధన కష్టతరంగా మారింది. అనేక ఏళ్లుగా డిఎస్సీలను నిర్వహించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలకు విద్యాబోధన కష్టసాధ్యంగా పరిణమించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అధికంగా ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులే అధికంగా విద్యనభ్యసిస్తున్నారు. టీచర్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేకుంటే టీచర్లుండరు, టీచర్లుంటే మౌళిక వసతులు కరువవుతున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద పలు



పాఠశాలలను గుర్తించి మౌళిక వసతుల కల్పనకు కొంత నిధులను విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు. పలు పాఠశాలల్లో ఈ పనులు ప్రారంభమై పూర్తి కూడా అయ్యాయి. ఇదంతా బాగానే వున్నా ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయకపోవడం దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు శాపంగా పరిణమించింది.

పదోన్నతులతో 240 పోస్టుల భర్తీ

రాష్ట్రవ్యాప్తంగా విద్యా శాఖ పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టింది. ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను కొనసాగిస్తుంది. హన్మకొండ జిల్లాలో పదోన్నతుల ద్వారా 240టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నెల 23వ తేదీ వరకు టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి కానుంది.

డీఎస్సీలో 73 పోస్టుల భర్తీ

వచ్చే డీఎస్సీలో హన్మకొండ జిల్లాలో 73 పోస్టులను భర్తీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేస్తుంది. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) తెలుగు మీడియం గవర్నమెంటు బడుల్లో 1, స్థానిక సంస్థల బడుల్లో 13 ఖాళీలున్నాయి. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ తెలుగు మీడియం స్థానిక సంస్థల బడుల్లో 3, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ తెలుగు మీడియాం ప్రభుత్వ బడుల్లో 2, స్థానిక సంస్థల బడుల్లో 17, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ (ఉర్దూ మీడియం)లో ప్రభుత్వ బడుల్లో 1, స్కూల్ అసిస్టెంట్ సోషల్ తెలుగు మీడియం ప్రభుత్వ బడుల్లో 3, స్థానిక సంస్థల బడుల్లో 18, స్కూల్ అసిస్టెంట్ తెలుగులో ప్రభుత్వ బడుల్లో 2, స్థానిక సంస్థల బడుల్లో 3, స్కూల్ అసిస్టెంట్ హిందీ ప్రభుత్వ బడుల్లో 2, స్థానిక సంస్థల బడుల్లో 2, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు ప్రభుత్వ బడుల్లో 1, స్థానిక సంస్థల బడుల్లో 4, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్థానిక సంస్థల బడిలో 1 పోస్టు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులను వచ్చే డిఎస్సీలో భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో జిల్లా విద్యా శాఖాధికారులు పంపించారు.

తక్షణమే డీఎస్సీ నిర్వహించాలి

రాష్ట్రంలో వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి తక్షణమే డిఎస్సీని నిర్వహించాలని అటు విద్యార్థి సంఘాలు, టీచర్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. చాలా ఏళ్లుగా డిఎస్సీని నిర్వహించకపోవడంతో బీఈడీ, డీఈడీ విద్యనభ్యసించిన అభ్యర్థులు అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అభ్యర్థులందరూ డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టాలి

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

అభివృద్ధి పనులు, మొక్కల పెంపకం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరం భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన దీర్ఘకాలిగా ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో నగరమేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తాపట్నాయక్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా సంధ్యారాణితో కలిసి వరద ముంపు నివారణకు చర్యలు, 66వ డివిజన్‌లో అభివద్ధి పనులు, మొక్కల పెంపకం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కూలంకశంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో నగరం ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వరదలు సంభవించే క్రమంలో ప్రజలకు ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒకమార్గం గుండా బయటకు వెళ్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఉన్న నాలాల నుండి నివాసాల్లోకి నీరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారని, కానీ నగరం బయట నుండి వచ్చే వరద నీరు నగరంలో ప్రవేశించడం వల్ల సమస్య ఎక్కువ సమస్య ఏర్ప డుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలం దష్టిలో ఉంచుకుని బల్దియా తరపున వరద ముంపునకు గురికాకుండా ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతంలో 2022 -23 సంవత్సరంలో



వరద ముంపును ఎదుర్కొన డానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. నగరంలో ఇప్పటికే డీజిల్టింగ్ ప్రక్రియ నాలాల నిర్మాణం చేపట్టామని, వడ్డెపల్లి నాలా నుండి సమ్మయ్యనగర్, నయీంనగర్, మంగలి వాగు యూటీ(ఎస్ఆర్ఎస్‌పి కెనాల్) ఆయా ప్రాంతం ఎలాంటి వరద ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభి వద్ధి పనులను మంత్రి అధికారంలో అడిగి తెలు సుకుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తు న మొక్కలు పెంపకం, నగర సుందరీకరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ మహానగరంలో ఇంతకుముందే లక్ష వక్షార్చన కార్యక్రమాన్ని చేపట్టి విరివిగా మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్‌లోని విలీన గ్రామాల్లోని కీర్తినగర్ గరీబ్ నగర్ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా పైప్ లైన్లు తవ్వి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రమా దాలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకురాగా సంబంధిత కాంట్రాక్టర్‌ను తొలగించామని కమిషనర్ తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విలీన గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సిబ్బంది కొరత తీర్చాలని, వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్షలో హైదరాబాద్ అటవీశాఖ అధికారి కష్ణ, ఇరిగేషన్ చీఫ్ ఇంజ నీర్ అశోక్ పాల్గొన్నారు.

ఏనుగల్లులో మొరం అక్రమ దందా..?

-పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

-సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లులో మొరం అక్రమదందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. 15రోజులుగా ఏనుగల్లు పెద్ద చెరువు, సాకరి బోర్డు (గుట్ట) నుంచి అక్రమార్కులు వందలకొద్ది ట్రాక్టర్లు, టిప్పర్లలో మొరాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రి పగలు తేడా లేకుండా పెద్దపెద్ద హిటాచీ మిషన్లను ఏర్పాటు చేసుకొని మట్టి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ కాంట్రాక్టర్ ఇటు ఇరిగేషన్, అటు రెవెన్యూ, పీఆర్ అనుమతులు లేకుండానే తన కాంట్రాక్టు వర్క్‌కు సంబంధించి మొరాన్ని అక్రమంగా తరలించుకుంటున్నాడని ఆంోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ డబ్బులు పెట్టి మొరాన్ని కొనాల్సి ఉండగా చెరువులో నుంచి మొరాన్ని తీసి కట్టకు పోయడమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మట్టి వ్యాపారులు రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం వందల కొద్ది వాహనాల్లో అధిక లోడుతో మట్టిని తరలించడం వలన అటుగా ఉన్న వ్యవసాయ పొలాల దారులు గుంతలు ఏర్పడి చిత్తడిగా మారాయని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా



మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఐబీ డీఈ రాజును వివరణ కోరగా మేము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని, విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు. పీఆర్ డీఈ బాబురావును నవతెలంగాణ వివరణ కోరగా చెరువు కట్ట వెడల్పు కోసం 5 కిలోమీటర్ల పరిధిలో కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించి పోయాల్సి ఉందని తెలిపారు. స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామిని వివరణ కోరగా ఇరిగేషన్, మైనింగ్, జియాలజి అధి కారుల పర్యవేక్షణలో భాగంగా అనుమతులు తీసుకోవాలని, ప్రభుత్వ పనులు అయినా కూడా సంబంధిత కాంట్రాక్టర్ అనుమతి పత్రాలతో అభివద్ధి పనులు చేపట్టాలి. ఇప్పటికీ ఈ విషయం నా దృష్టికి రాలేదని సామాధానమిచ్చారు.

జర్నలిస్టుల ఇండ్లలో స్థలాల కోసం...

మండల సభలో ఎంపీటీసీల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-దుగ్గొండి

ఏళ్ల తరబడి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు, తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మండల సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రభుత్వానికి అందించాలని అధికారులకు అందజేశారు. మండలంలో వైద్య సేవలు ప్రజలకు సరిగా అందటం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య, బడిబాట కార్యక్రమం, విద్యుత్ అంతరాయం పట్ల ఆయా శాఖల అధికారులపై మండల సభ ప్రజాప్రతినిధులు మండిపడ్డారు.



అయినప్పటికీ ప్రత్యేకాధికారి జోక్యంతో సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. సమావేశంలో ఎమ్మార్వో రవిచంద్రారెడ్డి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంఈఓ సత్యనారాయణ, ఏపీఎం రాజ్‌కుమార్, పశు వైద్యాధికారి రామ్మూర్తి, ఏపిఓ శ్రీనివాస్, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ మౌనిక, ఎంపీటీసీలు పిండి కుమారస్వామి, చింతల లావణ్య యుగేందర్, మోర్తాల రాజు, మామునూరి సుమన్, బండి జగన్, మమత, సోని, మాలోత్ చంద్రు, సొసైటీ చైర్మన్‌లు సుకినే రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



'మార్నేని'ని కలిసిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-ఐనవోలు

స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మార్నేని రవీందర్‌రావును సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఆ పార్టీ మండల కమిటీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, సభ్యులు మాజీ సర్పంచ్ బండి పర్వతాలు, నారాయణరెడ్డి, దర్శనాల సంపత్, ఉప్పలయ్య నాగరాజు యాకయ్య, గబ్బెట రాజ్‌కుమార్, నరసయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్‌గా నియామకం పొందిన మార్నేని రవీందర్‌రావును బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. వరంగల్ ఉమ్మడి జిల్లా చరిత్ర లోనే ఇక్కడి డీసీసీ చైర్మన్, టెస్కాబ్ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల ఇదే తొలిసారని ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సంది మధుకర్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ లు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్ గా మార్నేని రవీంద్రావు నియామకం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి. ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయిన్ పల్లి యుగంధర్ రావు. కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు విక్టరీ బాబు, పోగుల రమేష్ పాల్గొన్నారు.

నెక్కొండ : రాష్ట్రంలో సహకార రంగాన్ని అభివద్ధి చేసి రాష్ట్రంలోని ప్రథమ స్థానం నిలుపుదామని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌గా ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార సంఘా బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. రాష్ట్రర సహకా సహకార బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన రవీందర్‌రావును జిల్లా సహకార సంఘం ఉద్యోగులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. సహకార సంఘాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం సురేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏరుకల శ్రీనివాస్, మానుకోట జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు అలుగూనురు వెంకటయ్య, జనరల్ సెక్రెటరీ చింతకాయల సురేష్ ,కోశాధికారి రాచమళ్ళ రమణాచారి, సభ్యులు మురళి, సుభాష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



'ఏవీవీ'లో డిజిటల్ తరగతి గదికి విరాళం

నవతెలంగాణ-వరంగల్

ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు డిజిటల్ తరగతి గదిని 1982 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు విరాళంగా అందజేశారు. బుధవారం పాఠశాల విద్యా సంస్థల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతిక విద్యను అందించేందుకు ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు రూ.1.50లక్షల విలువ గల డిజిటల్ తరగతి గదిని అందించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, సంఘ సభ్యులు చకిలం మదన్‌మోహన్‌రావు, జి. మురళీమోహన్, సంఘ సభ్యులు, పూ ర్వ విద్యార్థి, ఏవీవీ ఆలుమ్ని, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్‌రెడ్డి, పూర్వ ప్రధానో పాధ్యాయులు ప్రస్తుత అకాడమిక్ కోఆర్డినేటర్ వాసుదేవులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వేదప్రకాశ్ పాల్గొన్నారు.

కటాక్షాపూర్ పెద్దచెరువు శిఖం భూమిలో రెవెన్యూ అధికారుల సర్వే

- 'నవతెలంగాణ'కు కథనానికి స్పందన

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్ పెద్ద చెరువు శిఖం భూమిని భూ బకాసురులు ఇష్టం వచ్చిన రీతిలో వందల ఎకరాలు కబ్జా చేస్తున్నారని 'నవతెలంగాణ' దినపత్రికలో 2024 ఏప్రిల్ 18న 'దర్జాగా వందలఎకరాల చెరువు శిఖం భూమికబ్జా' అనే శీర్షికతో 'నవతెలంగాణ'లో కథనం ప్రచురితం కావడంతో ఆత్మకూరు మండల రెవెన్యూ అధికారుల్లో స్పందన వచ్చింది. తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కటాక్షపూర్ చెరువు భూమిని సర్వే డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్, సర్వేయర్ గురు ప్రసాద్ బృందం సర్వే ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిఐ పవన్ కుమార్ మాట్లాడుతూ చెరువు శిఖం భూమికటాక్షపూర్, హౌజుబుజుర్గ్ గ్రామాల శివారు ప్రాంతాన్ని సర్వేనిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామస్తులు స్పందిస్తూ చెరువుశిఖం భూమిని అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి.తమకు న్యాయం చేస్తారని హర్షం వ్యక్తం చేస్తూ 'నవతెలంగాణ'కు ధన్యవాదాలు తెలిపారు.





విద్యార్థులు కష్టపడి లక్ష్యాలు సాధించాలి

- తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు చదువుపై దృష్టిసారించి కష్టపడి చదివి తల్లిదండ్రులపై తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కాజీ ఉన్నతపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుంచి పాఠశాల ల్లో అత్యవసరమైన పనులు చేపట్టి పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలోనే విద్యార్థుల యూనిఫారాలను ఎస్‌హెచ్‌జిలు, మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డిఆర్డిఏ గ్రూపుల ద్వారా కుట్టించటం జరిగిందని, ఈసారి పాఠశాలల ప్రారంభానికి ముందే నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్ పాఠశాలలకు చేరాయన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధ పెట్టి బాగా కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఇక్కడ హై స్కూలు, ప్రైమరీ స్కూలు కలిపి 1000కి పైగా విద్యార్థులు ఉన్నారని అలాగే ఇక్కడ మంచి ఉపాధ్యాయులు ఉన్నారని అందువల్ల జిల్లాలోనే ఈ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. సమావేశం అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 37 వేల యూనిఫామ్స్ కుట్టించి జిల్లాలోని ప్రతి పాఠశాలలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జిల్లాలోని 310 పాఠశాలలో అత్యవసర పనులైన త్రాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై, డిప్యూటీ డిఇఓ రాధా, స్థానిక కార్పొరేటర్ మధు, ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భీమారంలోని కేజీబీవీని సందర్శించి అక్కడి విద్యార్థినీలకు యూనిఫారం, టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని సన్మానించిన పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-ఆత్మకూరు



టెస్కాబ్ చైర్మన్‌గా ఎన్నికైన వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును బుధవారం ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ రైతుపక్షపాతి మార్నేని రవీందర్‌రావు డీసీసీబీ చైర్మన్‌గా వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఎంతో మేలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట చైర్మన్ కుసుమ శరత్‌బాబు, చిట్యాల చైర్మన్ క్రాంతి, మాదారం చైర్మన్ లింగమూర్తి, పరకాల చైర్మన్‌నాగయ్య, మైనారిటీ రాష్ట్ర నాయకులు ఎండీ. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ వసతిగృహాల నూతన సంచాలకులుగా రాజ్‌కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాల నూతన సంచాలకులుగా గణిత శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్‌పి. రాజ్‌కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాజ్‌కుమార్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

అదుపుతప్పి భారీ వాహనం బోల్తా

నవతెలంగాణ-శాయంపేట



పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట మూలమలుపుల గుట్ట వద్ద అభిరామ్ స్టోన్‌క్రషర్ రోడ్డు సమీపంలో ఫ్లైయాష్ తీసుకెళ్తున్న భారీవాహనం అదుపుతప్పి బోల్తా పడినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన కోటేశ్వరరావుకు చెందిన భారీ వాహనంలో కేటీపిపి వద్ద ఫ్లైయాష్‌లోడు చేసుకొని బుధవారం హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మండలంలోని మాందరపేట మూలమాలపుల గుట్ట వద్ద అభిరామ్ స్టోన్ క్రషర్ కు రోడ్డు సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ పంకజ్ సింగ్ సురక్షితంగా బయటపడినట్లు ఎస్సై తెలిపారు.

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంతోష్‌కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ నలిగంటి సంతోష్‌కుమార్‌కు డాక్టరేట్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశాఖపట్నం గీతం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను అందుకున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నలిగంటి సంతోష్ కుమార్ గీతం విశ్వవిద్యాలయం యొక్క స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ యలవర్తి రాధిక పర్యవేక్షణలో "బ్లడ్ వేసెల్ సిగ్మెంటేషన్ ఫ్రమ్ డయాబెటిక్ రెటినోపతి ఫండస్ ఇమేజెస్ యూజింగ్ సింగులర్ వాల్యూ డికపోజిషన్ అండ్ మాక్సిమమ్ ప్రిన్సిపల్ కర్వేచర్" అనే అంశంపై పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించినట్లు తెలిపారు. డయాబెటిక్ రెటినోపతి అయిన డిఆర్ (డయాబెటిక్ రెటినోపతి) అనే రెటీనాకు మధుమేహం వ్యాప్తి చెందడం వల్ల చాలా మంది డయాబెటిక్ రోగులు తమ కంటి చూపును కోల్పోయారని తన పరిశోధనలో గుర్తించినట్లు తెలిపారు. ఇట్టి బయోలాజికల్ సమస్యని దృష్టిలో ఉంచుకొని, డి ఆర్‌ని తగ్గించడానికి, తొలగించడానికి, వీలైనంత త్వరగా డిఆర్‌ని గుర్తించడం చాలా ముఖ్యం అని గమనించి విభజించబడిన రెటీనా ఇమేజెస్ విశ్లేషణ డిఆర్‌ని నిర్ధారించేటప్పుడు నేత్ర వైద్యుల పనిని సులభతరం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ పొలాల నిరంజన్ రెడ్డి, పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది సంతోష్‌కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.500 కోట్లతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు

- విద్య, వైద్యరంగానికి సీఎం మొదటి ప్రాధాన్యత
- విద్యార్థులు లక్ష్యాలను పట్టుదలతో సాధించాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు సమకూర్చడానికి ప్రభుత్వం సుమారు రూ.500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్లోరింగ్ పనులు చేయించినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం శ్రీలత అధ్యక్షతన విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫాం పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌లు రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యా, వైద్యరంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగస్తుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చొరవ తీసుకోవాలని, విద్యార్థులను నమోదు శాతం పెరిగేలా చూడాలని సూచించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తనకు రిప్రెజెంట్ వచ్చేస్తే జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి నిధులు, తన నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు బాధ్యత తీసుకొని పనులు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలగా చదివి, లక్ష్యసాధన దిశగా పాటుపడాలని సూచించారు. తాను కూడా ఎమ్మెల్యే కావాలని లక్ష్యం పెట్టుకొని పనిచేయగా 2009, 2014, 2019లో విఫలమై, 2023 నవంబర్‌లో ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు.

ప్రభుత్వం కూడా ఖాళీగా ఉన్న ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, పిఈటి, తెలుగు, హిందీ పండిత్ పోస్టులను అతిత్వరలో భర్తీ చేయడానికి డీఎస్సీ ప్రకటన విడుదల చేసిందన్నారు. విద్యను పటిష్టం చేయడమే తన లక్ష్యమని అన్నారు. విద్యార్థులను కోతుల బెడద నుండి కాపాడడానికి గ్రిల్స్ ఏర్పాటుకు తన నిధుల నుండి రూ.3 లక్షలు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం 2023 - 24లో 10వ తరగతిలో 9.5 జిపిఎ సాధించిన కే.వర్షిత, 9.2 జిపిఎ సాధించిన ఎ.భానుశ్రీలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఇంగ్లీష్ టీచర్ శేఖర్‌బాబు విద్యార్థులకు ఫైల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మధురిమ, తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణిచంద్ర, ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మామిడి తిరుపతమ్మ, నామని శ్రీలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటిసి చల్లా చక్రపాణి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మారపల్లి రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆడ బిడ్డలను కన్నా నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంతో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.46లక్షల5336 లు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజెశామన్నారు. కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ పథకం ద్వారా ఆడ పిల్లల కన్నా తల్లిదండ్రులకు పెండ్లి భారం తగ్గిందన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కెర్ల రాధికరాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, తనుగుల సందీప్, అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, జిల్లా నాయకులు రేవూరి రణధీర్ , జయపాల్‌రెడ్డి, అలువాల రవి, శ్యామెల్‌లు పాల్గొన్నారు.

కడియం కావ్య గెలుపు కార్యకర్తల గెలుపు : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య గెలుపు కాంగ్రెస్ కార్యకర్తల గెలుపని మంత్రి కొండా సురేఖ అన్నారు. మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన సభ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యని ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పదని, మంచి పరిపాలనాదక్షుడని, అవినీతి రహితమైన పాలనను అందించే ఆయన వారసత్వం పునికిపుచ్చుకొని రాజకీయాల్లోకి వచ్చిన ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కార్యకర్తలు ఇదే క్రమశిక్షణతో పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు ఓపికగా ఉండాలని, ప్రతీ ఒక్కరికీ సమూచిత స్థానం దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇందుకోసం కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను సమదృష్టితో చూడాల్సిన అవసరం ఎంపీ డాక్టర్ కావ్యపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలన్నారు.

అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రూపులు లేని రాజకీయమే లక్ష్యంగా పనిచేసేందుకు కార్యకర్తలు కృషి చేసి పార్టీ పటిష్టతను మరింత పెంచాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుతో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించే బాధ్యతను తీసుకుంటున్నానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా వైద్యంలో చాలా వెనక బడి ఉన్నామని విద్యా వైద్యంలో అన్నిరకాల అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయన్నారు. ఎంపీ ఎన్నికలతో అయిపోలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఐత ప్రకాష్ రెడ్డి, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసిసి నాయకులు, జిల్లా నాయకులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు

- హాజరైన కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికిరణ్అధ్యక్షులు జస్వంత్‌లు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు నేటి నుండి ఆరు రోజులపాటు జరుగుతాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా ఈ సమావేశాల్లో చర్చించుకొని భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పరిమళ, సందీప్, రాకేష్, బొచ్చు కళ్యాణ్, ఈశ్వర్ సిద్ధార్థ, ఇస్మాయిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మధ్యాహ్నం కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జీఎస్ఆర్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ సుభాషిని బుధవారం తెలిపారు. 114మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

నీటి శుద్ధీకరణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మదీనా నీటిశుద్ధీకరణ కేంద్రాన్ని బుధవారం ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వర్షాకాలంలో కలుషిత నీటితో ప్రజలు వ్యాధులబారిన పడే ప్రమాదం ఉందని, మినరల్ వాటర్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించా లని యజమాని అంకుశావళికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, వినుకొండ శంకరాచారి, రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-భీమదేవరపల్లి





భీమదేవరపల్లి ప్రెస్‌క్లబ్ పాలకవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా జానా రమేష్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల మల్లికార్జు న్, గౌరవ అధ్యక్షులుగా అరకాల అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మాడు గుల రాజకుమార్, కోశాధికారిగా గుడికందుల విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా నల్లగొండ నాగరాజ్, సభ్యులుగా చుంచు ఐలయ్య, గౌడ బాలాజీ తాళ్లపల్లి సురేందర్, ఎర్రబెల్లి రమణారెడ్డి, గుడికందుల కిషోర్, బుర్ర స్వామి, కొండ్రాజు ప్రవీణ్‌కుమార్, అలుగు రమేష్, మాడుగుల సంతోష్ కుమార్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉప్పుల సంపత్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

పోచమ్మగుడికి దాతల విరాళాలు

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని పోచమ్మ గుడి నిర్మాణానికి దాతలు విరాళాలు అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి రూ.1 లక్ష 116 వేలు మాదారపు రవికుమార్ విగ్రహదాతగా, మాదారపు యాదగిరి రూ. 20,116లు, విశ్వేశ్వర సామిల్ రూ. 10116లు, గంగిడి శ్రీధర్ రెడ్డి రూ. 10 వేలు, సహోదర్‌రెడ్డి రూ.10వేలు, డాక్టర్ శ్రీరామ్ రెడ్డి రూ. 10వేలు, వద్దిరాజు సత్యనారాయణరెడ్డి రూ.10,116లు విరాళాలను ఆలయ చైర్మన్ తాటికొండ భద్రయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ అశోక్, తాడికొండ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో టీడీపీ నేతల సంబరాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఏపీ సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హనుమకొండ పెట్రోల్ బంక్ ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహంవద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి రహీమ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించి, బాణాసంచాపేల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా యం.డి రహీమ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ లో కూడా తెలుగుదేశం పార్టీ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాడగాని మనోహర్, హరిదాస్యం సురేష్, కుసుమ శ్యామ్, కటకం కుమారస్వామి, దుబ్బాల క్రిష్ణ, మామిండ్ల రాములు తదితరులు ఉన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

అంకితభావంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు 22మందితో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం సందర్భంగా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ ముప్పై వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన భవిష్యత్ కార్యాచరణ సమీక్షా సమావేశానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం జిల్లాలో పరకాల, హనుమకొండ కాజీపేట పరిధి పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్‌హెల్ప్‌లైన్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. పద్నాలుగేళ్లలోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. స్పెషల్ డ్రైవ్ బృందాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే వాహనాన్ని, పోలీస్‌శాఖ వారి వాహనాన్ని నియోగించుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్ రవి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.రమేష్ బాబు, ఎఫ్ఎంఎం డైరెక్టర్ సిస్టర్ సహాయ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, బీసీ వెల్ఫేర్ డీడీ జి.రాంరెడ్డి, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్‌కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, న్యాయ మండలి సభ్యులు ఎం.సుభాష్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య, కే.శ్యామ్‌సుందర్, జి.రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్.భాస్కర్, బాలల పరిరక్షణ విభాగం జి.సునీత, పి.విజయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎర్ర శ్రీకాంత్, బి.కరుణ, డీఆర్డిఎ ఏవో కే.శ్రీనివాసరెడ్డి, జీసీడీవో ఎస్.సునీత, ఎస్ఐ ఫసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓలపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఏఈఓలపై అక్రమ సస్పెన్షన్ వెంటనే ఎత్తేయాలని ఏఈఓల సంఘం నాయకులు ముత్తినేని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఏఈఓలపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైతు వేదిక ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ మెలకువలు తెలిపే రైతులతో అనుసంధానమైన వ్యవసాయ విస్తరణ అధికారులను జీలుగ విత్తనాల పంపిణీలో మహబూబాద్ జిల్లాలో ముగ్గురిని అదిలాబాద్ జిల్లాలో ఒక ఏఈఓను అకారణంగా సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల తప్పిదం వల్ల ఏఈఓ లను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. సరైన విచారణ జరిపించి దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మహేష్, సంతోష్ ,సాగర్, సాయి కిరణ్ ,సంధ్య, నవ్య, శ్రావణి, ప్రియాంక ,అరుణశ్రీ ,రాధిక, కీర్తి, సువర్ణ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

ప్రభుత్వ మీ-సేవా కేంద్రంలో తనిఖీ

నవతెలంగాణ-జనగామ



నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికెట్ల జారీకి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-జిల్లా మేనేజర్ దుర్గారావు హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఏరియా పరిధిలో గల ప్రభుత్వ మీ-సేవా కేంద్రాన్ని ఈ-జిల్లా మేనేజర్ దుర్గా రావు సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ-సేవా కేంద్రంలో జరుగుతున్న పని విధానాన్ని పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ ల జారీ, తదితర వసూళ్లలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పద్ధతి ద్వారా క్యాష్ లెస్ ఆన్లైన్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈ పథకం అన్ని ప్రైవేటు, ప్రభుత్వ మీ-సేవా కేంద్రాల్లో అమలు చేయాలని భావిస్తోందని తెలిపారు.



ఇసుక తరలింపు అనుమతిని రద్దు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని గొల్లపల్లి, రాంబోజిగూడెం వాగుల నుండి ఇతర మండలంలోని రిజర్వాయర్లకు ఇసుక తరలింపు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గొల్లపల్లి, రామోజీగూడెం వాగుల నుండి ఇసుక ఇతర మండలాలకు తరలించడం వల్ల వాగుల పక్కన ఉన్న రైతుల బోర్లు అడుగంటిపోతున్నాయని, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇసుక తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ఇసుకను తరలించకుండా చూడాలని, లేనియెడల రైతులను సమీకరించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఇంటి వెంకటరెడ్డి,గడ్డం యాదగిరి, నల్ల కిష్టయ్య, బక్క యాదగిరి పాల్గొన్నారు.



రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి

ఎమ్మార్పీ ధరకన్న ఎక్కువ అమ్మితే చర్యలు

జిల్లా కలెక్టర్ రిజ్వాని బాషాషేక్

నవతెలంగాణ-లింగాలఘనపురం

రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు వెంటనే బిల్లు తప్పనిసరి గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాని బాషా షేక్ అన్నారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఆగ్రిమాల్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2 , పటేల్ గూడెం లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు పత్తి , అన్ని విత్తనాలు అమ్మిన తర్వాత రైతు ల వివరాలు వ్రాసే రిజిస్టర్ లో రైతు ల మొబైల్ నెంబర్‌లు సరిగా వ్రాయాలని, రైతు ల లిస్ట్ ను సక్రమం గా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు విత్తనాలు ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు అమ్మకూడదని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి, తీసుకున్న బిల్లును పంట పూర్తయ్యే వరకూ రైతు దగ్గరనే ఉంచుకోవాలి సూచించారు. ఈ తనిఖీలో, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తహసీల్దార్ వినయలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యాలను సాధించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ ఆధ్వర్యంలో డీఐపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ) తెలంగాణ-ఐ పాస్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం తెలంగాణ-ఐ పాస్ కింద (37) దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో (28) వాటికి ఆమోదం లభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందినవి 8 దరఖాస్తులు రాగా, ఏడింటికి ఆమోదం లభించిందని, తెలంగాణ ఐపిసి కింద మూడింటిలో ఒక దానికి, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేట్ కింద ఒక దానికి, టిఎస్ ఎన్ పి డి సి ఎల్ కింద 19 దరఖాస్తులు రాగా, 14 వాటికి ఆమోదం లభించిందని, కర్మాగారాల కింద 5 దరఖాస్తులకు గాను, నాలుగింటికి, కుడా కింద ఒక దానికి గాను ఆమోదం లభించినట్లు వివరించారు. టి-ప్రైడ్ 2014 (ఎస్‌సీపీ) పథకం కింద నాలుగు, (టి ఎస్ పి) కింద 16 వాటికి పెట్టుబడి రాయితీ మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్, ఎల్డీఎం శ్రీధర్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డుకు మెరుగులు

నవతెలంగాణ-జనగామ

పాతబడి పెచ్చులూడుతున్న జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ భవనానికి కొత్త మెరుగులు దిద్దుతున్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో పాత ఫర్నిచర్ ను తొలగించడంతోపాటు సంబంధిత అధికారులు కలర్లు వేసే పనిలో ఉన్నారు. అందులో భాగంగా ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా పనిచేయకుండా ఉన్నటువంటి జనరేటర్ ను రిపేరు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. దీన్ని బుధవారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో అమర్చి దానిని జిల్లా మార్కెటింగ్ అధికారి బి నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి మాట్లాడుతూ దుర్గా మార్కెట్ యార్డులో రైతులకు సౌకర్యాలు కల్పించి మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ జనగామ

జనగాం: లిజనగామ జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న స్థానిక మౌలిక సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జనగామ జిల్లా కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు భూక్యా చందునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో రవీందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన బాలుర హాస్టల్స్, బాలుర బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలుర బాలికల కళాశాల సంక్షేమ హాస్టల్స్ సుమారు 12 ఉన్నాయన్నారు. వీటిలో స్థానికంగా నెలకొన్న మౌలిక సమస్యలన్నీ పరిష్కారం చేయాలని, పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వీటితో పాటుగా కాస్మోటిక్స్ బిల్లులను వెంటనే అందజేయాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్ ను ఆశ్రమ పాఠశాలుగా కన్వర్ట్ చేయాలని వీటిలో తరిగొప్పుల, చెన్నూర్, స్టేషన్ ఘనపూర్ గిరిజన బాలుర స్వగృహాలను గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలుగా కన్వర్ట్ చేస్తూ ఇంగ్లీష్ మీడియం లోనికి మార్చి 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రారంభించాలని కోరారు. గతంలో మంజూరు అయినా కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఇంగ్లీష్ మీడియం లోకి మార్చి ఈ విద్యా సంవత్సరం ప్రారంభించాలన్నారు. మండలంలోని పసరమడ్లలో బాలురు ఆశ్రమ పాఠశాలకు స్వంత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

బడిబాటు మొక్కుబడిగా ఉండొద్దు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

దైవాశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయిలో తాను ఎమ్మెల్యేగా, నా కూతురు కవితను ఎంపీగా స్థాయిలో నిలిపిన ప్రజలకు ఋణపడి ఉంటామని, ప్రజలకు అందు బాటులో ఉండి, అహర్నిశలూ కష్టపడి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, కడియం శ్రీహరి బుధవారం దర్శించుకున్నారు. దేవస్థాన మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో బోనాలు, ఘటవిన్యాసం, కళాకారులు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య, ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, ఆలయధర్మ కర్త అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీగా గెలుపొందాక మొదటిసారి ఆలయానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచన, సహకారంతో నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తానని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్ని వసతులు అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని గొప్పగా అభివద్ధి చేస్తామని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా, ఎంపీగా డాక్టర్ కడియం కావ్య ఎన్నికల్లో గెలుపొందాక మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పూర్తి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రావు, లింగారెడ్డి, యాదవరెడ్డి, చిర్ర నాగరాజు, భూక్య రమేష్ నాయక్, మూల నాగరాజు, సురేష్, శ్రీరాములు, శ్యాం, రంగు రమేష్, గట్టయ్య, మహేష్, ఏసీపీ భీం శర్మ ఆర్ఐ శ్రీనివాస్, అర్చకులు బి. రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



బడిబాట మొక్కుబడిగా ఉండొద్దు

అమ్మ ఆదర్శ పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా ఉండొద్దని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని శిక్షణా పొందిన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉంటాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చాగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో బడిబాట స్వాగత దినోత్సవం కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికైన తర్వాత మొదటి అధికారిక కార్యక్రమం బడి బాటలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కడియం ఫౌండేషన్ ద్వారా గతం నుంచే బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల బోధన ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు బడీడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించే దిశగా, ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పింకేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఏసీపీ భీం శర్మ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కందుల రేఖ, ఎంపీడీఓ ఉమాదేవి, ప్రత్యేకాధికారి విజయ్ కుమార్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, కనకం రమేష్, ప్రధానోపాధ్యాయులు కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన

విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ బడుల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మకాంచ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బుధవారం పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గాను ప్రభుత్వం ఈ బడి బాట కార్యక్రమాన్ని పండగలా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు గాను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు ఇప్పటికే వంద శాతంగా పాఠశాలలకు చేరాయని వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలలకు హాజరు కావాలని, ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా వినాలని, చక్కగా చదువుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులుగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉంటారని, వారు పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు, శానిటేషన్, తాగునీరు, హాజరు శాతం, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల మార్కులను బాధ్యతాయుతంగా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున మాట్లాడుతూ.. 1970లో తాను ఇదే జెడ్పీహెచ్ఎస్‌లో చదివి, నేడు ఈ స్థానంలో ఉన్నందుకు గర్వపడుతున్నానని తెలిపారు. విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించి, మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా



చదవాలని సూచించారు. ఏది సాధించాలన్నా చదువే ముఖ్యమని తెలిపారు. అనంతరం మైత్రేయ కళాబందం తరపున చిన్నారిచే నత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఆ చిన్నారిని కలెక్టర్ అభినందించి, శాలువాతో సత్కరించారు. 2023-24 సంవత్సరానికి గాను 9.8 జీపీఏ సాధించిన హర్షిత అనే విద్యార్థినిని కలెక్టర్ శాలువాతో సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో కో కోలో పతకం సాధించిన విద్యార్థి సాత్విక్ కి ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జీసీడీఓ గౌసియా బేగం, వార్డు కౌన్సిలర్ చంద్రకళ, ఎంపిడిఓ సంపత్ కుమార్, హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : ప్రభుత్వ పాఠశాలలను పరిపుష్టం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం ఉచిత జాతీయ పాఠ్యపుస్తకాలు..ఉచిత నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా జెడ్పీటీసీ హాజరై అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద మల్లేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఇల్లందుల భాగ్యమాజీ వార్డు సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్, స్వామి, ఏపీఎం సురేందర్ పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలి

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

గ్రూపులంటూ తిరిగితే తోకలు కత్తిరిస్తా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పరిచయం, ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ పాల్గొని మాట్లాడుతూ కడియం శ్రీహరి గొప్ప పరిపాలన అనుభవం గల వారని, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కడియం కావ్యకు రాబోయే రోజుల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉందని, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాలను సమదష్టితో చూడాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రూపులు లేవని, ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయమని స్పష్టం చేశారు. పని లో పోటీ పాడుదామని, కూర్చునే సీటులో కాదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టుతో నియోజకవర్గంలో



ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని అన్నారు. అభివద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడం తన ఎజెండా అన్నారు. నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి కష్టపడ్డారని, ప్రజల అందుబాటులో ఉండి,ప్రజా ససమస్యలకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా గెలుపుకై సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్, సీడ్స్, గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, అయిత ప్రకాష్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసీసీ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా

20 మంది విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా పద్ధతిన 20 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపికకు జిల్లాలోని 84మంది విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 20 మంది విద్యార్థిని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద జిల్లాలోని మూడు ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 3వ తరగతిలో 10మంది విద్యార్థులు, 5వ తరగతిలో 5గురు, 8వ తరగతిలో 5గురుని మొత్తంగా 20 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు. జిల్లాలో ఈ క్రింద కేటాయించిన మూడు ప్రైవేటు పాఠశాలలయిన, కడవెండి, స్టేషన్ఘన్పూర్, రఘునాథపల్లిలలో ఈ సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ప్రేమకళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోగిన బడిగంట

మూతబడిన 10పాఠశాలలకు ఉపాధ్యాయుల హాజరు

విద్యార్థిని, విద్యార్థులతో సందడిగా మారిన సర్కారు బడులు

మూతబడిన పాఠశాలలు తెరిచేందుకు చర్యలు

నవతెలంగాణ-పాలకుర్తి

45 రోజుల వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు బుధవారం పునర్ ప్రారంభం కావడంతో బడిగంటలు మోగాయి. మండలంలోని 74 ప్రభుత్వ పాఠశాలలతో పాటు3 గురుకులాలు ఉండగా గత ఏడాది నాటికి 16 పాఠశాలలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయి. మూతబడిన 10పాఠశాలలతో పాటు గురుకులాలు కలిపి మొత్తం 68పాఠశాలలు తెరుచుకున్నాయి. 45 రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ఆటపాటలతో సందడిగా గడిపారు. పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో సర్కారు బడులన్నీ విద్యార్థి, విద్యార్థులతో సందడిగా మారాయి. మూతబడిన 10 ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకున్నాయి. పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన కల్పిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ భాగస్వాములై గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించారు. ప్రతి ఆవాస ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని కోరుతూ ఉపాధ్యాయులే స్వయంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు మరికొన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు లేకపోవడంతో 16 పాఠశాలలు మూతపడ్డ సంగతి తెలిసిందే. మూతబడిన 16 పాఠశాలలను పునర్ ప్రారంభించేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో పాటు ఉపాధ్యాయులు కషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసేందుకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలంలో 30 అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి, పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు దోహదపడుతుంది. ఆటపాటలకు స్వస్తి చెప్పిన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో చదువులపై దృష్టి పెట్టారు.



బ్రిడ్జి నిర్మాణం కోసం 'కొమ్మూరి'కి వినతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మండలంలోని చీటాకోడూర్, చౌడారం, మరిగడి తదితర గ్రామాల వెళ్లే మార్గంలో ఉన్న వాగు మీద బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి బుధవారం ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. చీటాకోడూర్ బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ యాసారపు కర్ణాకర్, ఎంపీటీసీలు మెరుగు బాలరాజు గౌడ్, సలేంద్రి మహేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వినతి పత్రాన్ని అందజేశారు. జనగామ మండలంలోని నాలుగు గ్రామాలు, రఘునాథపల్లి మండలంలోని ఆరు గ్రామాలు దాదాపు 10 గ్రామాల ప్రజలు ఈ వాగు మీదుగానే జనగామ జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా వాగు మీద ఉన్న లో-లెవెల్ కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రజల కష్టాలను దష్టిలో ఉంచుకొని చీటాకోడూర్ వాగు మీద బ్రిడ్జి నిర్మించేందుకు సహకరించాలని కొమ్మూరిని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, చిక్కుడు వెంకటేష్, ముక్క వెంకటయ్య చిరంజీవి, జేరిపోతుల రాజయ్య, ఓరుగంటి నరసింహులు, రావుల రాజు, కార్తీ, శివ, గణేష్, మిద్దెపాక పర్శ రాములు, రమేష్, యాసారపు పరశు రాములు, చిర్రా హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15న జాబ్ మేళా : ఉమారాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 15న ప్రైవేటు రంగంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి, శిక్షణ శాఖ అధికారి సీహెచ్ ఉమారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండకు చెందిన శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (10), బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ (10) ఖాళీలున్నాయని, డిగ్రీ విద్యార్హత కలిగి 22నుండి 35ఏండ్లలోపు వయసు ఉన్న యువతి యువకులు ఈ నెల 15న నిర్వహించే జాబ్ మేళాకు ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, డిగ్రీ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో కలెక్టరేట్లో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు జనగాం జిల్లాలో పనిచేయాల్సి ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు రూ.18వేల, ఇన్సెంటివ్ ఉంటాయని చెప్పారు. కలెక్టరేట్ రెండో అంతస్తులో జాబ్‌మేళా ఉంటుందని పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన గ్యార కోమలత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో బుధవారం మృతురాలి భర్త సాయిలుతో పాటు కుటుంబ సభ్యులకు ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస-భాస్కర్‌గౌడ్ 20కిలోల బియ్యాన్ని, నిత్యవసర సరుకులను అందజేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బొబ్బల రమేష్, గంగాపురం స్వామి,కంబాల యాదయ్య,సోము,మహేష్,బీరయ, ఇటికల నాగరాజు, గ్యార రాములు, లక్ష్మయ్య, మల్లయ్య, సొక్కయ్య,శోభన్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

'బెస్ట్ అవైలబుల్' ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి దయానందరాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎంపిక చేసేందుకు ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే.దయానందరాణి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం కల్పించేందుకు ఆసక్తి గల షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఒకటో తరగతిలో డే స్కాలర్‌లో చేరేందుకు 18సీట్లు ఉన్నాయని, రెసిడెన్షియల్‌గా 5వ తరగతిలో చేరేందుకు 31సీట్లు ఉన్నందున త్వరితగతిన దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు.

సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఎం

నవతెలంగాణ-గార్ల



సీతారామ ప్రాజెక్ట కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక తహశీల్దారు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బుధవారం మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు సిపిఎం అధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని పుల్లూరు, బుద్దారం రెవెన్యూ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడం లో గత మూడున్నర సంవత్సరాల నుండి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు సమస్యను విన్నవించినా సన్నచిన్న కారు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక 30 పడకల ఆసుపత్రి లో రోగులకు సరిపడా వైద్యులు, సిబ్బంది లేక పోవడం వలన రోగులకు ప్రభుత్వ వైద్యం అందడం లేదని ఎన్నో సార్లు అందోళన లు, జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించిన పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. తక్షణమే హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యులను నియమించాలని, సీతంపేట సమీపంలోని పెద్ద చెరువులో ఆక్రమణ కు గురౌతున్న భూములను కాపాడాలని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని, చెరువు చుట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ లతో ఎమ్మెల్యే కనకయ్య అందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు, భూ నిర్వాసితులు భాగం లోకేశ్వరావు, జి.మోహన్, అంబటి వీరాస్వామి,జి.శ్రీను, జి.వీరభద్రం,దస్రు,రామకష్ణ తదితరులు ఉన్నారు.

డ్రాప్అవుట్స్‌ను పాఠశాలలో చేర్పించండి

నవతెలంగాణ-మహబూబాబాద్



మన చుట్టుపక్కల డ్రాప్అవుట్ పిల్లలా సిగ్గుసిగ్గు.. అది మనకే అవమానం అని తక్షణం ప్రతి ఒక్కరూ తమ చుట్టు పక్కల బడిబయట ఉన్న పిల్ల లను పాఠశాలలో చేర్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా బుధవారం శ్రీరాంనగర్ బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ చదువు మన భవిష్యత్తుకు దిక్సూచి అని అన్నారు. ప్రభుత్వం ఎన్నిచర్యలు చేపట్టినా ప్రతి సంవత్సరం డ్రాపవుట్ పిల్లలు ఉండడం సామాజిక రుగ్మత అని వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడు తమ ప్రాంతంలో చదువులేని పిల్లలను గుర్తించి బడిబాట పట్టించడం కనీస భాద్యత అని అన్నారు. ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలు రాబట్టడంలో ఉపాధ్యాయులు తీవ్రంగా శ్రమిస్తున్నారని అభినందించారు. ఆర్థికంగా కుదేలైన ఎన్నో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఖరీదైన చదువును కొనలేక తమ పిల్లలను అన్నిహంగులున్న ప్రభుత్వ బడులకు పంపిస్తున్నారన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అలీ, సీఆర్పీ పెండెం స్వప్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం నూతన విద్యాసంవత్సర ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల బలోపేతాకిని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ ఉపాధ్యాయులు ఎం.రవి, సుధాకరాచారి, మధూకర్, రాజేష్వర్, కుమార్, సంపత్, సంపత్ కుమార్, శంకర్, తస్లిమ సుల్తాన, నారాయణ, మహేందర్, రవీందర్, చంద్రప్రకాష్, విజయలక్ష్మీ, శ్రీనివాస్, నిమ్మల రవి, మౌనిక, సతీష్, ఉప్పలయ్య, మల్లీశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలో 41 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ఇప్పటికే రెండు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఇంకా సార్వత్రిక ఎలక్షన్ కంటే ముందుగానే ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాలను అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా 41 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలోతాహసిల్దార్ సాదియాసుల్తానా, ఎంపీడీవో శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపీపీ మౌనిక, ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యనందించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో పత్రికల్లో, మీడియా లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించా లని కోరుతూ బుధవారం తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు వినతి పత్రం అందించారు స్పందించిన జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిఇఓ కూడ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్, గండమల్ల రోశయ్య, కమటం నాగేశ్వరరావు, కార్తీక్, లు పాల్గొన్నారు.

పెన్షనర్ల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులు ఆల్ పెన్షనర్ల సమస్యలను పెండింగ్లో ఉన్నాయని వారికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్స్ హ్యాండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాదే అశోక రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వాలు కొలువుతీరాయని, కానీ ఈ ప్రభుత్వాలు పెన్షనర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా, ఉన్నబడ్జెట్‌ను ఎన్నికల ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని మంత్రివర్గ సహచరులు పదేపదే చెబుతున్నారని తెలిపారు. ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, త్వరలో మా సంఘం ఆధ్వర్యంలో పిఆర్సి తదితర సమస్యలు సాధన కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. అట్లాగే మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ స్థలం కేటాయించి ఒక భవన నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య మండల కార్యదర్శి జి వీరయ్య తొర్రూర్ కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వరరావు, మీ ప్రేమలత, ఎస్ వీరస్వామి, ఇద్దయ్య, వాల్యా, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు సామాజిక బాధ్యతలు నేర్పించాలి

- **ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక బాధ్యతలను నేర్పాలని అట్లాగే మన దేశంలో కేరళ రాష్ట్రన్ని మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అ న్నారు. బుధవారం పాఠశాలల పున :ప్రారంభం సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక సీతారాంపురం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాలలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి రామచంద్రా నాయక్ పూలదండలు వేశారు. అనంతరం జరిగిన సభలో రామచందర్‌నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ విద్యార్థులకు సరైన విద్యను అందకుండా కులాలను ప్రోత్సహించి వారికి బార్లను గొర్రెలను పంపిణీ చేసి విద్యకు సామాజిక బాధ్యతలకు దూరం పెట్టారని ఎద్దేవ చేశారు. విద్యార్థుల ఆలోచనలు అనుకూలంగా వారి సైకాలజీని గుర్తించి వారి ఏసబ్జెక్టు మీద అవగాహన కలిగి ఉంటారో.. వారికి దానిపై పూర్తిగా అవగాహన కల్పించి ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆయన అధ్యాపక బృందానికి సూచించారు. గత పది రోజుల నుండి బడిబాట కార్యక్రమం ద్వారా గుర్తించిన విద్యార్థులను బడిలో చేర్చుకొని వారందరికీ ఉన్నతమైన విద్యను అందించాలని కోరారు. అంతేగాక పాఠశాలల అభివృద్ధిపై ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద గుర్తించి ఆయా పాఠశాలలకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా మంజూరైన పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో వాటికి ప్రత్యామ్నాయంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

కేరళ రాష్ట్రంలో నూటికి 98శాతం విద్యావంతులు ఉండడంతో ఆ రాష్ట్రంలో కరోన ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. విద్యతోపాటు సామాజిక ఇతర అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నేడు కేరళమనకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యపై ప్రత్యేక కేంద్రీకరణ చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఆవిర్భావం కోసం కృషిచేసిన అనేకమంది త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణ గుర్తుండే విధంగా ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర గీతం ప్రత్యేకంగా మ్యూజిక్ డైరెక్టర్ తో కంపోజ్ చేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేసినట్లు తెలిపారు. అనంతరం పిల్లలకు పాఠ్యపుస్తకాలను స్కూల్ డ్రెస్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రేవతి, మండల నోడల్ అధికారి ఆర్.అనిత దేవి, హెచ్ఎం రామచంద్రు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిహెచ్ ప్రభాకర్‌రావు, అధ్యాపక బందం సునీల్ వెంకటేశ్వర్లు మురళి కష్ణ హరి వెంకన్న సురేష్, సిఆర్పి జానకి రాములు, వివో అధ్యక్షురాలు విజయ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలి : ఎంపీడీవో రేవతి

ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయ బృందం ఉంటుందని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని మరిపెడ ఎంపీడీవో జి రేవతి పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల పునః ప్రారంభ సందర్భంగా గుండెపుడి హైస్కూల్లో బడిబాట ముగింపు కార్యక్రమం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను దుస్తులను అందజేశారు.

అనంతరం రేవతి మాట్లాడుతూ నేడు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వారంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉద్యోగులుగా మీ ముందుకు వచ్చారని ఆమె గుర్తు అర్హత లేని ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దని ఆమె విద్యార్థుల తల్లిదండ్రులను వాడి మానేసిన విద్యార్థులను, చదువుపై ఆసక్తి లేని విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అవగాహన కల్పించి విద్య నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపుడి ఎంపిటిసి పులుసు రజిత చిరంజీవి, గ్రామపంచాయతీ కార్యదర్శి కె వెంకన్న, హై స్కూల్ హెచ్ఎం వై మురళి కష్ణ అధ్యాపక బందం పి సరోజ, కల్పన ,దత్త ప్రసాదు, సిహెచ్ శ్రీను, పి రాజు, డి.మహేశ్వరి, ఉషావాని, ఎం.పవన్, గంధసిరి ఉప్పలయ్య, లక్ష్మి తదితరులు ఉన్నారు.

రైతుల పంట రుణాలు మాఫీచేసి కొత్త రుణాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రైతుల పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇండియన్ బ్యాంక్ మరియు ఎస్బిఐ బ్యాంకుల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం లిమహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్నలినల్లపు సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కోరారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణాలు రెండు లక్షలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారులకు వచ్చిందని ఖరీఫ్ సాగు ప్రారంభం అయినందున రైతులకు పెట్టుబడి అవసరాలు వస్తున్నందున కొత్త రుణాలు ఇవ్వకపోతే సాగు చేయలేని ఇబ్బందుల్లో రైతులు ఉన్నందున కొత్త రుణాలు ఇవ్వాలంటే పాత రుణాలు మాఫీ అయితేనే ఇస్తామని బ్యాంకుల యాజమాన్యాలు అంటునందున పాత రుణాలను తక్షణమే మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని రాజన్న డిమాండ్ చేశారు రైతులు పంటలు పండించాలంటే చాలా పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని ఎంత పెట్టుబడి పెట్టిన నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులు చీడపీడలు అనుకూల వాతావరణ పరిస్థితులు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పెట్టుబడులు వెళ్లక రైతులు ఆత్మ హత్యలు పెరుగుతున్నాయని రాజన్న అన్నారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ జోగియా నాయక్, గాడిపెల్లి వెంకన్న, సోమరపు ఎల్లయ్య, బద్రీనాథ్, బోనగిరి దేవేందర్, లక్ష్మయ్య, ఆనందు, రామ్మూర్తి రైతులు పాల్గొన్నారు.

ఊరుపక్కతండా బడికి బాట ఏది..?

బడిబాట తనిఖీలో ఖంగుతిన్న ఎంపీడీవో

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గుండెపూడి గ్రామంలో (ఊరు పక్క తండ) ప్రాథమిక పాఠశాలకు దారి లేక పాఠశాల ఉద్యోగులు, విద్యార్థులు సతమతం అవుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల తనిఖీ కోసం వచ్చిన ఎంపీడీవో జి రేవతి ఈ పరిస్థితులు చూసి ఆశ్చర్యపోతూ కంగు తిన్నారు. ఊరు పక్క తండ పాఠశాలకు 21 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ పాఠశాలను అభివద్ధి చేయడానికి ఉపాధ్యాయులు స్థానికుల సహాయంతో కషి చేస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో బడి పక్కన ఓ ప్రైవేట్ ల్యాండ్ ఉండగా వారు వచ్చి ఇంటి నిర్మాణం కోసం పనులు చేపట్టగా పాఠశాల ముందున్న దారి లేకుండా మూసుకుపోయింది. అప్పటికే దాతల సహకారంతో స్థల సేకరణ చేసి ప్రభుత్వం భవనాన్ని నిర్మించింది, ఈ నేపథ్యంలోనే మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా గత సంవత్సరం ఈ ప్రహరి గోడ, సంపులు, వాషింగ్,





మరుగుదొడ్లు ,నల్లాలు నిర్మించారు. సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాలకు చివరిగా దారి లేకుండా పోవడం ఉపాధ్యాయులు, విద్యార్థులు, దారి లేక సతమతమవుతున్న పరిస్థితి నెలకొంది, ఈ పాఠశాల కోసం గతంలో 12 ఫీట్ల రోడ్డు వదిలిపెట్టి న రోడ్డు సాయిగా దాని ప్రకారంగా రోడ్డు పోసి ప్రహరీ గోడ పగలగొట్టి గేటు పెట్టాలని ఎంపీడీవో జి రేవతి పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే కోరం

నవతెలంగాణ-గార్ల

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాలలలో భాగంగా మండలంలోని సూర్యతండా ప్రభుత్వ పాఠశాలను బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. నేటి యుగంలో పిల్లలను చదివించాలని లక్ష్యంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిక తక్కువగా ఉందని ప్రభుత్వం గుర్తించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని ఈ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని చెప్పారు.అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలు, దుస్తులు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎంపిడివో మంగమ్మ, ఎంఇవో బి.పూల్ చందు, ఎఈ శ్రీనివాస్,హెడ్ మాస్టర్లు పి.నాగేశ్వరరావు, ఎం.శివ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ కార్యాలయానికి విద్యార్థులే అటెండర్‌లా ?

సమయపాలన పాటించని అధికారులు

నవతెలంగాణ-ఇనుగుర్తి



స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్నికి సమయపాలన పాటించని అధికారులు. నేడు బడి గంట మోగిన పాఠశాలకు పోవాల్సిన విద్యార్థిచే కార్యాలయం తాళాలు తెరిపించడం మండలంలో చర్చ నియాంశంగామారింది. మండలంలోని అనేక సమస్యలను తీర్చే కార్యాలయానికి సమయానికి రావలసిన అధికారులు సమయాన్ని మర్చిపోవడం వీరికి కొత్తేమీ కాదు. వీరిని అడిగేవారే లేరని అనేక సార్లు ఇలాగే జరుగుతున్నాయని మండల కేంద్రంలోని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇంచార్జ్ తహశీల్దార్లు కాకుండా రెగ్యులర్ అధికారులను నియమించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన కోడిగుడ్లు

నవతెలంగాణ-గంగారం



పోషక ఆహారాలు అందించడమే లక్ష్యంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేస్తున్న పోషకాహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయి. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామంలో బుధవారం స్థానిక అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు కోడిగుడ్లు ఇంటికి తీసుకెళ్లి ఆమ్లెట్ చేసుకుందామని పగలగొట్టగా గుడ్డు నుండి నలుపు రంగు తో దుర్వాసన తో కుళ్ళిపోయిన ఘటన చోటుచేసుకుంది.విషయాన్ని అంగన్వాడీ టీచర్ ను అడగగా మాకు వచ్చినవి మాత్రమే పంపిణి చేశామని ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం అందిస్తామని సమాధానం ఇచ్చారు.

బాలకార్మికుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజలందరూ బాల కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తొర్రూరు లయన్స్ క్లబ్‌లో తాలూకా న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ బాల కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు 14 ఏళ్లలోపు పిల్లలను పనికి పంపరాదనీ, షాపు యజమానులు కూడా వారిని పనిలో చేర్చుకోవద్దని ఇది చట్టం నేరమని అన్నారు. అలా జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఘనపురం రామకష్ణ, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగమణి, లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎస్సై జగదీష్, సిడిపిఒ ఇందిరమ్మ, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, బొర్రా కుమార్, పోలీసు, కోర్టు సిబ్బంది, పట్టణంలోని వ్యాపారస్తులు, చైల్డ్ వెల్ఫేర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశ అభ్యున్నతికి పునాదిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు జిల్లా కేంద్రంలో స్వాతంత్రానికి పూర్వం నుంచి ఎంతోమంది మేధావులను విద్యావంతులను అందించిన పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత విద్యార్థులు పాఠశాల కీర్తిని పెంపొందింప చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రధాన ఉపాధ్యాయులు భూక్య సిరినాయక్, ఏఏపీసీ చైర్మన్ జె.శ్రీలత, ఉపాధ్యాయులు కేదాస్ వాసుదేవ్, బి.శరీరామ్, కే.భరత్, వ్యాస్, మాధవి, ప్రతిభ, లత, రామ్మోహన్రావు, అశోక్ రెడ్డి, శ్రీదేవి, కళ్యాణి, శోభ, పద్మావతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలన

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మేచరాజు పల్లి, పెద్దతండా, బడి తండా, కాచికల్, హనుమాన్ నగర్ తండా గ్రామాలను సందర్శించి బుధవారం పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో బాలరాజు, ఎంపిఓ పార్థసారథి తెలిపారు. ఈ బుధవారం వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభ మవుతున్నందున అమ్మ ఆదర్శ కమిటీలు, ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలో పనులను తొందరగా పూర్తి చేసేందుకు కషి చేయాలని అన్నారు పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అమ్మ ఆదర్శ కమిటీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలు తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష అన్నారు. బుధవారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ, జయ్యారం, మన్నెగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. వర్షాకాలంలో కీటక జనతా వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గునియా వ్యాధులను అరికట్టేందుకు ఫ్రైడే నిర్వహించాలని సూచించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ హెల్త్ సూపర్వైజర్ రాధా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం బరిగలపల్లి పాఠశాల బుధవారం పునర్ ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కాగిత పద్మకుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పుష్పగుచ్ఛాలతో బుధవారం ఆహ్వానించారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోషన్న మాట్లాడుతూ విద్యార్థులను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు 2 జతల దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌తోపాటు ఉదయం టిఫిన్ రాగి జావ, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు గుడ్లు అందజేస్తున్నట్టు తెలిపారు. అనేక రకాల సహ పాఠ్య కార్యక్రమాలు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తున్నట్టు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు గురుకుల, మోడల్ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ... ఉన్నతస్థాయిలో రాణించాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికి మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మౌనిక, స్వప్న, శ్రీధర్, వీరమ్మ, వరలక్ష్మి, సమ్మక్క లక్ష్మి, లలిత, అనసూర్య, గున్నక్క తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలి వాగుపై ఉన్న వంతెన గత వర్షాకాలంలో నీటి తాకిడికి గురై రెండు పిల్లర్లు కూలిపోయిందని, వంతెన పునర్నిర్మాణం కోసం రూ.4.70 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, చేపట్టిన వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. బుధవారం సంబంధిత పనులు పరిశీలించి నాణ్యతతో చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా వాగవతలి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చలివాగు ఇసుకను ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ప్రైవేట్ పనులకు ఉపయోగించుకోవడానికి ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశాలు ఇస్తామని అన్నారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేసేందుకు ప్రయివేటు భూమిని అద్దెకు తీసుకొని 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే సిబ్బందితో మండల కేంద్రంలోని ఒక కుటుంబాన్ని స్వయంగా సర్వే చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 241 గ్రామపంచాయతీల్లో సర్వే కొనసాగుతోందని, 10 రోజుల్లోగా సర్వే పూర్తి చేస్తామన్నారు. వివరాలను మిషన్ భగీరథ యాప్‌లో నమోదు చేస్తారన్నారు. గ్రామంలో ఎంతమంది చనిపోయారు, వలస వెళ్లిన వారి వివరాల నివేదిక అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్ బాబు, మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ అనిత, ఎంపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

'నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు'



నవతెలంగాణ-పలిమెల

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రాజు హెచ్చరించారు. మండలంలోని విత్తన దుకాణాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుంచి కొనుగోలు చేయొద్దని అన్నారు. బీజీ-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు అనుమతి లేదని, ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరమని అన్నారు. దుకాణదారుడి నుంచి రైతులు రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలు, గడువు దాటిన విత్తనాలు కొనుగోలు చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ వ్యవసాయ విస్తరణ అధికారి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌చందర్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎరువులు విత్తన దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల అమ్మకాల్లో పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చేరాలు డీ లర్ల ప్రెసిడెంట్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య శాఖ డైరెక్టర్‌గా నామినేషన్ వేసిన వెంకటేష్ ముదిరాజ్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల సందర్భంగా బుధవారం డైరెక్టర్‌గా పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ సొసైటీ ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే మత్స్య శాఖ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరంతరం కుల సమస్యల పరిష్కారానికి, చెరువు సమస్యల పరిష్కారానికి, చెరువు అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నామినేషన్ చివరి రోజు కావడంతో మూడు రోజుల నుండి 42 మంది సభ్యులు డైరెక్టర్లుగా నామినేషన్ దాఖలు వేశారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృత్యువాత

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో రైతు సర్వ రాజయ్యకు చెందిన పాడి గేదె బుధవారం విద్యుద్ఘాతంతో మృత్యువాత పడింది. బాధిత రైతు కథనం ప్రకారం రోజు మాదిరిగానే ధర్మారావుపేట శివారు బుద్ధారపోని కుంట సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు మేతకు వెళ్లాయి. ప్రమాదవశాత్తు అక్కడే విద్యుద్ఘాతానికి గురై మృతిచెందింది. దాని విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, తనను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు రాజయ్య కోరారు. కాగా సంఘటన స్థలాన్ని విద్యుత్‌శాఖ సిబ్బంది పరిశీలించి పంచనామా నిర్వహించారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా...

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం మండలంలోని మైలారం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుదొడ్ల నిర్మాణాలు, హ్యాండ్ వాష్ ప్లాట్‌ఫారాలు, మంచి నీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల పనులను చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేలా తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలను సకల హంగులతో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. బడి



ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఈఓ రాంకుమార్, డీఆర్డీఓ నరేష్, ఎంపీడీఓ భాస్కర్, పంచాయతీ రాజ్ ఏఈ, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో నూతనంగా నిర్వహి స్తున్న గోల్డెన్ పాత్ ప్లే పాఠశాలను ఆయన ప్రారంభించారు. విద్య వ్యాపారం కాకుండా విద్యార్థులకు జ్ఞానం పెంచి భవి ష్యత్ తరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచిం చారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేను పాఠశాల కరస్పాం డెంట్ ప్రకాష్, ప్రిన్సిపాల్ సుష్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీపీఎల్ నిర్వహణ అభినందనీయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సీసీపీఎల్) జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీసీపీఎల్ అధ్యక్షుడు చింతల మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రథమ బహుమతిగా(కింగ్స్-11) ట్రోఫీతోపాటు రూ.70వేల నగదు, ద్వితీయ



బహుమతిగా(డ్రీమ్స్-11) రూ.30వేలు ఎమ్మెల్యే స్వంతంగా అందజేసి మాట్లాడారు. క్రీడలతో శారీక దృఢత్వం తోపాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని ప్రద ర్శించాలన్నారు. భవిష్యత్‌లో మండల, జిల్లా రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. చిట్యాల మండల కేం ద్రంలో రెండు నెలలుగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించిన అధ్యక్షుడు చింతల మహేందర్‌ను, క్రీడా కమిటీని అభినందించారు. క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సహ కరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మధు వంశీకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రాము, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీలు దబ్బెట అనిల్, కట్కూరి పద్మానరేందర్, క్రీడానిర్వాహకులు పిట్టల అనిల్, వెల్పుల రాజకుమార్, గడ్డం సాయినీతిన్, మాటూరు లవన్ బాబు, నేపాలి రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏక రూప దుస్తుల పంపిణీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - ములుగు

బండారుపల్లి మోడల్ పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభంలో భాగంగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తామని అన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క హాజరవుతున్నట్టు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ : ఎంఈఓ

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫాంలు మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతు లను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ పద్మా నరేందర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ బైరం కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు : ఎంపీపీ, ఎంపీటీసీ

నవతెలంగాణ-గణపురం



ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ప్రభుత్వం అందిస్తున్నదని వైస్‌ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని కోరారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఎస్సెస్సీ వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన వారికి రూ.5116 చొప్పున బహుమతి అందజేస్తానని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ప్రకటించారు. హెచ్‌ఎం దేసు సతీష్‌కుమార్, భరత్‌కుమార్, కుమారస్వామి, శకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, స్వామి, దేవేందర్, సదానందం, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత తదితరులు ఉన్నారు.

ఎంఈఓ రఘుపతి ఆదేశాలతో...

నవతెలంగాణ-మహదేవపూర్



మండల విద్యా వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఎంఈఓ కె రఘుపతి ఆదేశాల మేరకు బుధవారం ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. మహదేవ్‌పూర్ పాఠశాలల సముదాయపు ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, జీహెచ్‌ఎం -2 జడ్పిహెచ్‌ఎస్(ఉ/మీ) బీబి ప్రకాశ్ బాబు, జెడ్పీహెచ్‌ఎస్(బాలికలు) ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు బీఎస్ సరిత, మహదేవ్‌పూర్ పీఎస్ ప్రధానోపాధ్యాయురాలు బీపి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌లో...

మహదేవపూర్ :



మహదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) విద్యార్థులకు బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎంపీపీ బి రాణీబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు జోడు రాజమ్మ, ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీలత, లచ్చయ్య, రమేష్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో రాజకీయ శిక్షణా తరగతులు

- విజయవంతం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 14.15 తేదీలలో జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 450 కిలోమీటర్లు 11



మండలాల్లో పాదయాత్ర నిర్వహించినట్టు తెలిపారు. పోడు భూముల పట్టాలు, ఉపాధి హామీ చట్టం అమలు, అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాలు, పంటలకు ముందే రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించాలని పోరాటాలు చేసినట్టు చెప్పారు. దళిత గిరిజన మహిళ విద్యార్థి యువజనుల సమస్యలు పరిష్కరించాలని, సాగు, తాగునీరు అందించాలని, జిల్లా కేంద్రంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రైల్వే మార్గాన్నిఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. భూపాలపల్లి జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందడానికి తగిన ప్లాన్ తమ పార్టీ ఆధ్వర్యంలో రూపొందిస్తామని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతుల్లో కేడర్‌ను ఉత్తేజపరిచి శిక్షణ ఇచ్చి రాబోయే భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. శిక్షణ తరగతులకు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారన్నారని విజయవంతం చేసేందుకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రమేష్, శేఖర్, మహేందర్, గోమాత, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు బడిలో... పనిలో కాదు



- జిల్లా సీనియర్ జడ్జి కే జయరాంరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పిల్లలు బడిలో ఉండాలని, కానీ పనిలో కాదని అని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే జయరాం రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలల చట్టాలకు సంబంధించి ఏదైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయిన వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే కార్యక్రమం వేగంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాలకార్మికులతో పని.. నేరం

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్



నవతెలంగాణ - ములుగు

బాలకార్మికులతో పని చేయుంచుకోవడం నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు జిల్లా బండారుపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా మహేందర్ పాల్గొని మాట్లాడారు. ఉచిత న్యాయం, కార్మిక చట్టం, వారికీ ఉన్న హక్కులు, ఫోక్సో చట్టాలు, వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు...

ప్రత్యేక అధికారి దామోదర స్వామి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దామోదర స్వామి తెలిపారు. ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఐటీడీ పరిధి ఆశ్రమ పాఠశాలలు హాస్టళ్లను గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారులు తనిఖీ చేశారు. మండల కేంద్రం లోని ఆకులవారిగణపురం ప్రాంతంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. హాస్టల్ మెనూ రిజిస్టర్, విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. ప్రతిరోజు ఇచ్చే మెనూ సంబంధిత హెచ్ డబ్ల్యూఓ శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాల, విద్యార్థుల మరుగుదొడ్లు, వసతులను పరిశీలించారు. పాఠశాలలు పునర్ ప్రారంభమయ్యాయని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, మెనూ సక్రమంగా పాటించాలని ఆదేశించారు.

ఐఐటీ విద్యార్థినికి హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగుల సాయం



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్‌కు చెందిన సంకే పల్లవి ఇటీవల వెలువడిన గేట్ ఫలితాలలో జాతీయస్థాయిలో 104వ ర్యాంక్ సాధించి ఐఐటీ బొంబాయిలో సీట్ (ఎంటెక్) పొందింది. కానీ ఐఐటీలో చేరేందుకు ప్రవేశ రుసుం చెల్లించే స్థితిలో పల్లవి కుటుంబం లేదు. ఉన్నత చదువుకు సహాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తోంది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యుడు వై కిషోర్ (డిప్యూటీ తహసీల్దార్) తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో పల్లవిని సన్మానించి, ఉన్నత చదువు కోసం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె దేవేందర్, కోశాధికారి బి గుణవంత్, సంయుక్త కార్యదర్శిజి ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం రమేష్, సిహెచ్ గంగ లక్ష్మి, బి సోమన్న, ఏ ప్రసాద్(రిటైర్డ్), పి శ్యామ్ సుందర్, ప్రొఫెసర్ ఎం రామేశ్వర్‌రావ్, కే స్వామి, ఎస్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అండగా ఉంటుంది : అజ్మీర ధరమ్‌సింగ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య కుటుంబానికి కష్టకాలంలో బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ చిన్న కుమారుడు బీఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు అజ్మీర ధరమ్‌సింగ్ అన్నారు. బుధవారం మండలం లోని చల్వాయి గ్రామంలో గట్టయ్య తల్లి కనకమ్మ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులను స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఒక క్వింటాళ్ బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో



మండల కమిటీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ పెన్నింటి మధుసూదన్ రెడ్డి, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాంపూర్ణ చందర్, ,ఎంపీటీసీ అలూరి శ్రీనివాస్, పర్వీరాజ్ ఉట్ల, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, ఉద్యమ కారుల సంఘం అధ్యక్షులు అజ్మీర సురేష్, ఉట్ల మోహన్,కొంపల్లి కష్టారెడ్డి, రేండ్ల శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్, సీనియర్ నాయ కులు దర్శనాల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండా లని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశిం చారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసు కోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవల గురించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారుమూల మండలాలైన పలిమెల, మహాముత్తారం, కాటారం మం డలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులపట్ల ప్రజలకు అవగా హన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాతా శిశు మరణాలు,



చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబీ, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాల తీరుతెన్నులను అడిగి తెలు సుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదికపై సమీక్షించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. డీఎంహెచ్ఓ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరియైన సదుపాయాలు లేని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబటిపల్లి లోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూ రు చేస్తున్నానని తెలిపారు. జాతీయ ప్రమాణాల నివేదికకు ఎంపికైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే వర్షాకాలం సీజన్‌లో వైద్యాధికారులకు వాహన అలవెన్స్ ఇస్తామని, ఏఎన్ఎంలకు, అంగన్వాడీ సూపర్వైజర్స్ కు మెడికల్ ఆఫీసర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని అన్నారు. వర్షాకాలంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు, అత్యవసరమందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యా ధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆ రోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డీఎం హెచ్ఓ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజుదేవిడ్, చిట్యాల సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



కబ్జాకోరుల నుంచి భూమిని కాపాడాలి

తహసీల్దార్‌కు రైతుల వినతి

నవతెలంగాణ-చిట్యాల

40 ఏండ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న తమ పట్టా భూమిపై కబ్జాదారులు కన్నేసి బెదిరింపులకు గురిచేస్తూ, తాము లేని సమయంలో హద్దులు తీసేసి చదును చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, తమ భూమిని కాపాడి తగు న్యాయం చేయాలని మండలంలోని చైన్‌పాక గ్రామ శివారుకు చెందిన చైనుపాక, రాఘవపూర్ టేకుమట్ల గ్రామాలకు చెందిన 16 మంది రైతులుకోరారు. బుధవారం స్థానిక తాసిల్దార్ ఖాజా మహినువుద్దీన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు బ్యానర్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతులు వెంకట రాములు, ఊదారపు రమేష్, కొప్పుల శ్రీనివాస్, కొప్పుల శంకర్ కుంభంపాటి బతుకమ్మ. గంగి సమ్మయ్య రాజమల్లు, మహేందర్ రాజ పోచయ్య, విష్ణు సంపత మాట్లాడారు. చైన్‌పాక శివారులో సర్వే నంబర్ 150,152/4 148, 151, 149/4 లో 16మంది రైతులకు సుమారు 40 ఎకరాలు ఉన్నదని తెలిపారు. కొందరు తమ భూమిని కబ్జా చే యాలని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. సంబంధిత రెవెన్యూ అధికా రులు తమ భూమిని సందర్శించి న్యాయం చేయాలని వేడుకొన్నారు. కబ్జా చేసేవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

గ్రామ సభలను బలోపేతం చేయాలి

పెసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్



నవతెలంగాణ-వాజేడు

భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలకు కల్పించిన పెసా చట్టం ద్వారా గ్రామ సభలను బలోపేతం చేయాలని పెసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ కోరారు. వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పెసా అవగాహన సమావేశంలో ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పెసా గ్రామ సభలు బలోపేతం కావా లన్నారు. ఉపాధ్యక్ష , కార్యదర్శులు, మొబిలైజర్లు పెసా చట్టం పై నిరం తరం పనిచేయాలన్నారు. అప్పుడే ఆదివాసీలకు స్వయం నిర్ణయ అధి కారాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెసా మండల అధ్యక్షు లు ఇండ్ల సమ్మయ్య రమేష్, జగదీశ్, వెంకటేష్, 17 గ్రామ పంచాయతీ ల మొబిలైజర్లు, పెసా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

'నిబంధనలు పాటించాలి'



నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ నిబంధనలు పాటించాలని హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య అన్నారు. బుధవారం ఎస్సై పవన్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్‌లో మండలం లోని ప్రయివేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సీ బుక్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. వాహనానికి నెంబర్ ప్లేట్ ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి బస్సుకు ఫిట్ నెస్ పరీక్షలు తప్పకుండా చేయించాలని అన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిం చకుంటే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఫిట్నెస్ చేయించని స్కూల్ యాజమాన్యాలకు నోటీ సులు అందజేస్తామన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్ ఎస్ కె రియాజ్ విధులు నిర్వహించుకుంటూ చాలీ చాలని జీతంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ 1990- 1991బ్యాచ్ పదో తరగతి స్నేహి తులు బాధిత కుటుంబానికి బుధవారం రూ.21వేలు ఆర్థికసాయం అందజేశారు. రియాజ్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న రియాజ్ కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లాస్ మేట్స్ బ్యాచ్ నాయకుడు గండి రాజు, తోట సత్యం, అర్రెం నరసయ్య దొర, కెక్కెర శ్రీను, మడే పూర్ణిమ, పల్లెర్ల ముకుంద చారి, పల్లెర్ల మహేశ్వర చారి, లింగయ్య, ఏజాజ్ పాషా, అలివేలు, అప్పాజీ భగవాన్, లోడారి కష్ణమూర్తి, రజిత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



'జనాటిక్' బాధితులకు 'లక్ష్మణ్‌రావు' ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి రవి కుమారులకు కొంతకాలం నుండి జనాటిక్ వ్యాధి తో బాధపడుతున్నారనే ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులామర్రి లక్ష్మణ్ రావు తమ పార్టీ కార్యకర్తలైన ఆరెల్లి రవి ని చూసి ఎంతో బాధపడ్డారు. ఎంతో కొంత సహాయం చేయాలనే ఆలోచనతో మానవ దక్పథంతో పార్టీ కార్యకర్త అయిన ఆరెల్లి రవి కుమారులకు 5 నెలలకు సరిపడా అయ్యే మెడికల్ ఖర్చులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులామర్రి లక్ష్మణ్ రావు 45 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ద్వారా బుధవారం అందించి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆరెందుల రాధిక



కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల రాజన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన అందుతుందని ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమం చేపట్టి పాఠశాలలను పునర్‌ప్రారంభించారు. మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలతోపాటు అన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీ, జెడ్పీటీసీ అయిత కోమల హాజరై వి ద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. తాడిచెర్ల హెడ్‌మాస్టర్ మల్హా భాస్కర్ రావు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇసుక క్వారీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి : గిరిజన అభ్యుదయ సంఘం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని గంపోనిగూడెం, చుంచుపల్లి, మల్లూరు, రాజుపేట గ్రామాల్లోని ఇసుక క్వారీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత నిబంధనలను తుంగలో తొక్కి ఇసుక గ్యాంగ్ దళారులు కూలీలకు ట్రాక్టర్లకు మంగళం పాడి జేసీబీ లు, టిప్పర్లతో ఇసుకను అనుమతులకు మించి తరలి స్తున్నారని ఆరోపించారు. పట్టా భూములు, గిరిజన సొసైటీల పేరుతో సాగిస్తున్న ఇసుక దోపిడీని ప్రభుత్వ అధికారులు అరికట్టకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏజెన్సీలో జరుగుతున్న ఇసుక దోపిడీకి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక దందా పై చర్యలు తీసుకోకుంటే కేసులు పెడతామని హెచ్చరించారు. ఆయనవెంట సంఘం మండల నాయకులు తాడి నాగరాజు, తోలెం సుధాకర్, ఆక తిరుమలరావు, పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నేడు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ మురళీధర్ రావు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతున్నట్లు తెలిపారు. 17 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు 132 కేవీ కాటారం సబ్ స్టేషన్ మరమతుల కారణంగా ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు కాటారం సబ్ డివిజన్ పరిధి ఐదు మం డలాల సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ శ్రీకాంత్ ప్రకట నలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

'స్లాట్ బుక్ చేసుకోవాలి '

నవ తెలంగాణ మహాదేవపూర్

శారీరక మానసిక రుగ్మతలతో బాధపడేవారు సదరం క్యాంపులో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఐకేపీ ఐపీఎం రవికుమార్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మీ సేవాలో దరఖాస్తు చేసుకున్న వారినే అర్హత కలిగిన వారిగా గుర్తించి సంబంధిత డాక్టర్ పర్యవే క్షణలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 14, 18 తేదీలలో జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో వారిని పరీక్షిస్తారని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు

'వసతి గృహం'ను జెడ్పీటీసీ సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మహదేవపూర్ లోని గిరిజన బాలుర వసతి గృహంను బుధవారం జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ సందర్శించారు. విద్యార్థుల సంఖ్యను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని హాస్టల్ స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు.

ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి :

యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నెలల తరబడి పనిచేస్తున్న ఉపాధి కూలీలకు అధికారులు బిల్లులను చెల్లించడం లేదని కేవైసీ పేరుతో బ్యాంకు అధికారులు డబ్బులు ఇవ్వడం లేదని యువసజన రాష్ట్ర సమైక్య (యువైఏఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు చూపించిన కొలతల ప్రకారం పనిచేసిన కూలీలకు రోజువారి వేతనం గిట్టుబాటు కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు వారం వారం వేతనాలు ఇవ్వాలని రోజువారి పే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని పనిముట్లు పార, గడ్డపార, తట్టలు ,ఇవ్వాలని గడ్డపారకు సాన పెట్టడానికి 150 రూపాయలు ఇవ్వాలని సమ్మర్ అలవెన్స్‌లు అందించాలని పని ప్రదేశంలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

వరద ముంపు ప్రభావిత గ్రామాలను ఎస్సై కమలాకర్ సందర్శన

నవతెలంగాణ-గోవిందరావుపేట

రానున్న వర్షకాలంను దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గతంలో వరద ముంపునకుకు గురైన ప్రాజెక్ట్ నగర్ గ్రామాన్ని బుధవారం పస్రా ఎస్సై ఏ కమలాకర్ సిబ్బందితో సందర్శించి ప్రజలతో మాట్లా డారు. గత అనుభవాల దృష్ట్యా గ్రామంలో వరద తాకిడి పెరిగితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు సూచించారు. ఏదైనా ప్రమాదం



సంబవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని అన్నారు. వరద ముంపునకు గురి కావటానికి అవకాశం ఉన్న ప్రాంతాల వారు వర్ష తీవ్రత బట్టి వరద తాకిడిని అంచనా వేస్తూ ఉధృతి పెరిగితే ఆ ప్రాంతాన్ని కాలి చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఏదైనా సమాచారం ఉంటే అందులో పెట్టాలని సూచించారు.

అధ్యాపకురాలికి జెడ్పీటీసీ సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రజిత జాతీయస్థాయిలో నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ ఎడిటర్‌గా ఎంపికైన సందర్భంగా బుధవారం జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విధులు నిర్వర్తించే ఒక మహిళ అధ్యాపకురాలు జాతీయ స్థాయి నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీలో ఎడిటర్‌గా ఎంపిక అవ్వడం గర్వకారణం అని ప్రశంసించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో సరస్వతీ యాగం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో విద్యా సంవత్సర ప్రారంభం సంధర్భంగా బుధవారం ఉదయం మాడుగుల చంద్రశేఖర్ శర్మ సరస్వతీ యాగం నిర్వహించారు. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ కార్యదర్శి చక్రధర్, కోశాధికారి కష్టా రావు, సభ్యులు పూర్ణచందర్, సరోజన, ప్రవీణ్, సంతోష్, సలహాదారు అంకన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14న గణపురం అంగడి తై బజార్ వేలం

పంచాయతీ కార్యదర్శి విజేందర్

నవతెలంగాణ-గణపురం

గణపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధి వారాంతపు సంత తై బజార్ 2024-25కు గాను జూన్ నుండి 31 మార్చి 2025 తేది నిర్ణీత కాల పరిమితి వరకు అంగడి కం తైబజార్ వేలంను 14వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ బుధవారం తెలిపారు. వేలంలో పాల్గొనే కాంట్రాక్టర్ రూ2 లక్షలు మధ్యాహ్నం 1గంట లోపు డీడీ గానీ, నగదు గానీ గ్రామపంచాయతీ కార్యాలయంలో డిపాజిట్ చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 919398576538లో సంప్రదించచ్చని సూచించారు.



'సూర్యనారాయణ'పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మంగపేట

గిరిజన రైతులపై దాడులకు పాల్పడుతూ వారి భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న మన్యం సూర్యనారాయణ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగట్టి చిన్న డిమాండ్ చేశాడు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ వీర స్వామికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పూరేడుపల్లి గ్రామ శివారులో గల 7036 కంపార్ట్ నెంబర్ లోని 14 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొప్పుల మాణిక్యం, జిగట ముసలయ్య, శీను మరో ఇద్దరు రైతులు 30 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. కాగా మన్యం సూర్యనారాయణ పేద రైతుల భూములను ఆక్రమించుకు నేందుకు సాగులో ఉన్న రైతులను అడ్డుకొని దౌర్జన్యంకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తహసిల్దార్ విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీనిచ్చినట్టు చెప్పారు.

అవినీతి రహిత పాలనే టీడీపీ లక్ష్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

అవినీతి రహిత పాలనే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని మాజీ సర్పంచ్ గౌరిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం బస్టాండులో నారా చంద్రబాబునాయుడు ఏపీ సీఎంగా రెండవ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని హసన్‌పర్తి టీడీపీ మండల నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ డాక్టర్ సత్యం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. రాబోయే కాలంలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కార్యరూపం ప్రారంభమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో



టీడీపీ పాలనలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు గౌరవంగా జీవించారన్నారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత తెలంగాణలో టీడీపీ లేని లోటును ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో టీడీపీ బలం పుంజుకొని అధికారం చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిలగాని మోహన్, దాసరి సుధాకర్, మౌటం తిరుపతి, మాజీ ఎంపీటీసీ బండి సత్యప్రకాష్, ఎన్‌టీఆర్ మొగిలి, బొనగాని రమేష్, తోట సంపత్, కందుకూరి శ్రీనివాస్, బొల్లు యుగేందర్, కామరపు బాలకష్ణ, నేదునూరి కోటేశ్వర్, శీలం బాలకిషన్,, తోట రమేష్, శ్రీపతి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల చదువుతోనే సమాజ వికాసం : కలెక్టర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



బాలికల చదువుతోనే సమాజ వికాసం సాధ్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మండలంలోని చింతగట్టు క్యాంపు కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో బడిబాటకార్యక్రమం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీలకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీపడి ఉన్నత లక్ష్యాలను చేరుకుంటున్నారన్నారు. ప్రభుత్వం బాలికల విద్యను ప్రోత్సహించేందుకు అన్నిరకాల అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు గొప్పలక్ష్యాన్ని ఎంచుకొని అందుకనుగుణంగా ప్రణాళికలను రూపొందించుకుంటేనే లక్ష్యసాధన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై, సీఎంఓ రాధ, జీఈసీవో సముద్రాల సునిత, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఉచిత గుడ్డల సంచుల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పర్యావరణ నేషనల్ ఎన్జీవో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఉచిత గుడ్డల సంచుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం వరంగల్ కూరగాయలు మార్కెట్ 27 వ డివిజన్ పరిధిలో పర్యావరణ నేషనల్ ఎన్జీవో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ చింతాకుల అనిల్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ డైరెక్టర్ ప్రసాద్ రావు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రవీందర్‌రావు, స్టేట్ కన్వీనర్ విజయ్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్, కర్ణాటకరాష్ట్రాల్లో కూడా మేము ఉచిత బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతున్నది ప్లాస్టిక్ నివారణ గోనె సంచుల, బట్ట సంచులు వాడాలనే అవగాహన కార్యక్రమం హనంకొండ, వరంగల్ లోని ఇన్‌సిరీ వచ్చిన సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అందరికీ ఉచితంగా 1000 సంచుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 13 లక్షల సంచులు పంపిని చేసే కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిగా వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ లో ఈ కార్యక్రమం ఉచిత సంచుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి రాము ,జెజెబి మెంబర్ సుభాష్ , మండల పరిశరాములు చైర్ పర్సన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నిమ్మల శ్రీనివాస్, కుసుమ కవిత, పద్మ కరీంనగర్ ఎన్జీవో, రమేష్, డాక్టర్ కుమార్, వర్తక శ్రమ అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రెటరీ శ్రీనివాస్, రతన్ సింగ్ సుదర్శన్ గౌడ్ శ్రీనివాస్ ప్రభాకర్ కుమారి రాణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యా సంస్థల ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. దేవేంద్రచారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాణి, వివో అధ్యక్షులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భద్రమ్మ కుటుంబ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో కొమురం భీం కాలనీకి చెందిన భద్రమ్మ(61) బుధవారం హఠాత్తుగా మరణించగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆమె పార్థిక దేహంపై పూలమాల వేసి ఆ కుటుంబాన్ని ఓదార్చి అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు రామ్మూర్తి, చల్లాసురేష్, పసుపులేటి సతీష్, బొమ్మ కంటి రాంబాబు, పెనుగొండ పుల్లయ్య, కొలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

నాడు కలకల.. నేడు వెలవెల...!

- విద్యార్థులు లేని ఇనుగుర్తి బాలుర వసతిగహం
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం
- ప్రచారం చేసే అధికారులే కరువు

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గహము విద్యార్థులు లేక వేలవేల బోతున్నది. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ వసతిగహం విద్యార్థులతో కళకళలాడేది. ఇనుగుర్తి పరిసర ప్రాంతాల విద్యార్థులే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి విద్యార్థులు వచ్చి వసతి గహంలో ఉండేవారు. కానీ ప్రస్తుతం హాస్టల్ పరిస్థితి అధ్వానంగా మారింది. గత 3సంవత్సరాలుగా వసతిగహంను పట్టించుకునే అధికారులు కరువయ్యారు. పరిసర ప్రాంతాల విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం 8నుండి5 కిలోమీటర్ల దూరం నుండి నడుచుకుంటూ, సైకిళ్ల ద్వారా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థులు రోడ్డు మార్గం నుండి వస్తున్న క్రమంలో ప్రధానంగా కోతుల బెడత, అతివేగంగా వాహనాలను నడపడంతో యాక్సిడెంట్ అవుతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలే తమకు కోట్ల ఆస్తిగా భావిస్తారు. అందుకు తమ పిల్లలను తమకు ఆసరాగా వ్యవసాయ పనులకు ఉంచుకుంటున్నారు. నేటి తరానికి పిల్లలే ఆదర్శం అంటారు కానీ పేద విద్యార్థుల చదువు కోసం బాలుర వసతి గహంలో అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారా అనడానికి సందేహం ఏమీ లేదు. దాదాపు 43 సంవత్సరాల క్రితం ఈ గ్రామంలో గండు ఐలయ్య సర్పంచ్ ప్రజా ప్రతినిధిగా ఉన్న క్రమంలో రూ. లక్షల ప్రజాధనాన్ని వేచించి ప్రభుత్వం ద్వారా భవనాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సౌకర్యం కోసం శాలమైన గదులు, డైనింగ్ హాల్ ఉన్నాయి. ఇక్కడ ఉంటూ చదువుకున్న వారు పలు శాఖలో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ హాస్టల్ మూతపడడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే హాస్టల్ ను పునరుద్ధరించాలంటూ ఇనుగుర్తి మండల వాసులు కోరుతున్నారు.

విద్యారంగ సమస్యలు మండలిలో చర్చిస్తా : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి





నవతెలంగాణ-తొర్రూరు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ బడులు బతికితేనే పేద బడుగు బలహీనవర్గాల పిల్లలకు విద్య అందుతుందని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక హై స్కూల్ లో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పున ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లను స్థానిక జెడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ లతో కలిసి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజ నం, స్నాక్స్‌కు పెరుగుతున్నరేట్లకు అనుగుణంగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలనికోరారు. గతంలో పుస్తకాలు, విద్యార్థుల దుస్తులు ఎప్పుడు వచ్చేవో తెలియని పరిస్థితి ఉందని, ప్రస్తుతం ఆ పరిస్థితిని అధిగమించి మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మన ఊరుమనబడి ద్వారా విడుదలైన నిధుల తో నేటికీ పనులు పూర్తి కాలేదని వెంటనే పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సంవత్సరం బదిలీల నిర్వహణకు విద్యాబోధన ఆటంకం లేకుండా జరుగుతుంన్నారు. విద్యారంగంలో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని శాసనమండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం జడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు హైస్కూల్లో అనేక సమస్య లు నెలకొన్నాయన్నారు.మూడేళ్ల క్రితం కిచెన్ షెడ్ మంజూరి కాగా నేటికీ నిర్మాణం పనులు పూర్తి కాలేదన్నారు. విద్యార్థులకు టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, పాఠశాలకు గేట్లు, తాగు నీరు కొరత ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు వ్యక్తులు పాఠశాలలలో సాయంత్రం వేళ వస్తున్నారని, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని దీనిపై హెచ్ఎంలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్య హక్కు చట్ట ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అప్పుడే విద్యార్థులు విద్యాపరంగా, క్రీడలపరంగా శారీరక ధృఢత్వాన్ని పొందుతారని అన్నారు.

దొరా..! మజాకా..?!



- చెరువును చెరపడుతున్న ఎమ్మెల్యే బినామీ..?
- శ్యామల చెరువు కబ్జాపై కార్పోరేషన్ సీరియస్
- యుద్ధ ప్రాతిపదికన అక్రమ కట్టడాల కూల్చివేత
- ఎమ్మెల్యే అనుచరులపై దుమ్మెత్తిపోస్తున్న స్థానికులు
- కబ్జా విషయంలో ఎవ్వరిని వదిలేదన్న అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని భీమారం శ్యామల చెరువు కబ్జాపై కార్పోరేషన్ అధికారులు సీరియస్ అయ్యారు. నిబంధనల ప్రకారం ఎటువంటి అనుమతులు లేకుండా శ్యామల చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టిన అక్రమ కట్టడాలను సంబంధిత అధికారులు పరిశీలించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కార్పోరేషన్ సిబ్బంది కూల్చివేసారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్యామల చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎటువంటి అక్రమకట్టడాలు చేపట్టిన వారి వెనక ఎంత పెద్ద బడాబాబులు ఉన్న అక్రమకట్టడాలను ప్రోత్సహించేది లేదని కార్పోరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, కుడా అధికారులు ముక్తకంఠంతో చెబుతున్నారు. అయితే ఇటీవల పర్వతగిరి మండలం చింతనెక్కొండకు చెందిన ఓ దొర భీమారం శ్యామల చెరువు ప్రాంతంలో కొంత భూమిని కౌలుకు తీసుకొని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆ ప్రాంతాన్ని చదును చేస్తూ అక్రమ కట్టడాలకు తెరలేపుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, కుడా కార్పోరేషన్ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను సైతం భేఖాతరు చేస్తూ అక్రమకట్టడాలకు పూనుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాకు అడ్డు ఎవరు లేరని ఎమ్మెల్యేనే నాకు అండగా ఉన్నాడని నేను ఎమ్మెల్యే మనిషినని నన్ను ఎవరు ఏమి చేయలేరని ఆ దొర స్థానికులకు సవాల్ విసురుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో దొర అహంకారపూరితంగా అధికారుల మీద దురుసుగా ప్రవర్తిస్తూ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూమిలో నిర్మాణాలను ఆపలేనని, ఎఫ్‌టీఎల్‌కు హద్దులు నిర్ణయించి తరువాత కూల్చి వేయండంటూ అధికారులపై తన అక్కసు కక్కుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఈ విషయంపై వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి అక్రమ కట్టడాలకు తెరలేపుతున్న ఆ దొర అహంకారాన్ని అణచివేసి చట్టపరమైన చర్యలు తీసుకొని చెరువును పరిరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గార్లలో 57 కేజీల గంజాయి పట్టివేత : యువతి అరెస్ట్

నవతెలంగాణ-గార్ల



రైల్వే స్టేషను పరిసర ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ యువతి వద్ద గంజాయి పట్టుకుని కేసు నమోదు చేసిన ఘటన బుధవారం మండల కేంద్రం లో జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం ఒడిషా రాష్ట్రం లోని గాజపతి జిల్లా రాకేష్ పంగాగ్రామానికి చెందిన లిల్లీ అనే యువతి ఉదయం నుండి స్దానిక రైల్వే స్టేషను పరిసర ప్రాంతాలలో సంచరిస్తూ అనుమానాస్పదంగా తిరుగుతుండగా పె ట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు లు అనుమానంతో యువతికి చెందిన మూడు లాగేజ్ బ్యాగ్‌లను తనిఖీ చేయగా సుమారుగా 57 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి పోలీసు స్టేషను కు తరలించి యువతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.పట్టుబడిన గంజాయి విలువ 20 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

పెట్రోలింగ్ నిర్వహించినవారిలోఏఎస్సై రవీందర్, హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్, సిబ్బంది ఉపేందర్, సతీష్, పుష్ప, పాషా, రాము తదితరులు ఉన్నారు.

విద్యతోపాటు వికాసాన్ని పెంపొందించుకోవాలి : తహశీల్దార్







నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థులు విద్యతోపాటు వికాసాన్ని పెంపొందించుకోవాలని తహశీల్దార్ సదానందం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, దుస్తులను తల్లిదండ్రుల చేతుల మీద విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌లు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు పున: ప్రారంభించిన రోజే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు బుక్కులు, యూనిఫామ్ అందజేయడం జరిగిందని ఈ అవకాశాన్ని బడిఈడు పిల్లలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండి స్థిరమైన గమ్యాన్ని ఏర్పరచుకొని,కష్టపడి దానిని సాధించేందుకు ఇప్పటినుండే విద్యార్థులు కషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎ.వెంకటేశ్వరరావు, హెచ్ఎం వెంగళ మురళి, ఏపిఎం అనిత, విఓఏ తోకలరజిత, సీసీ కవిత, ఎంపీటీసీ వనమాల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్‌లు కే.లావణ్య, ఎస్.ప్రసన్న, హెచ్ఎం ఠాగూర్ శివరతన్ సింగ్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, రమాదేవి, సరస్వతిదేవి, గణేషు, ఇమ్మయ్య, జ్యోతి, స్వర్ణలత, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండలకేంద్రం వేలేరు జెడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ హెచ్ఎం జి.రాజన్న, బి.లీలాబాయి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిహెచెస్, ఎంపిపిఎస్ మల్లికుదుర్లలో హెచ్ఎం జయసాగర్, దీప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జెడ్పీటీసీ చాడ సరిత, జెడ్పిహెచెస్ ఎర్రబెల్లిలో హెచ్ఎం మొగిళిచర్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ టి. మంజుల, వీఓఏ లక్ష్మిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి పంచాయత్ సెక్రెటరీ క్రాంతి, అమ్మ ఆదర్శ పాటశాల మెంబర్లు కె.పద్మ, ఈ.కవిత, పి. సుజాత, స్టాఫ్ జి.కోటేశ్వర్‌రావు,పి.జయ, బి.రాజ్‌కుమార్, సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివా స్, వెంకటేశ్ , రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, కప ఆధ్వర్యంలో పాఠశాల పున ప్రారంభంలో భాగంగా పూలతో విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నడికూడ తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్ లు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు ఇస్తున్నారని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, అలాగే విద్యను బోధించే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని విద్యార్థులు బుద్ధిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అడక్వసిని తొలగించాలని డీఈఓకు వినతి

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో నష్టపరిచే విధంగా అడక్వసిని తీసుకొచ్చి దళిత, గిరిజన ఉపాధ్యాయుల పొట్టగొడుగుతున్నారని టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ ఆరోపించారు. అడక్వసిని తొలగించారని ఉపాధ్యాయ సంఘ నాయకులు డిఈఓకు బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం మండలాల్లో 20 సంవత్సరాల నుండి ప్రత్యేక జీవో ద్వారా అపాయింట్మెంట్ అయి, మూడు పర్యాయాలు 100శాతం ప్రమోషన్ తీసుకున్న గిరిజన ఉపాధ్యాయులను అడక్వసి లెక్కలో చూపించి, ప్రమోషన్ రాకుండా అడ్డుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగన్న, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

నవతెలంగాణ-గార్ల

ఆడపిల్లలు కన్నా తల్లితండ్రులకు వివాహం చేయడం భారం కాకుండా ఆడపిల్ల లకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్దానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం మండలంలోని 16 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ ఆడపిల్లలు కన్నా తల్లిదండ్రులకు భారం కాకుండా సియం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ షాద్ ముబారక్ పథకం క్రింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి భరోసాగా నిలుస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడానికి కషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎంపిపి బట్టు నాగరాజు,జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, తహశీల్దార్ రవీందర్,డిప్యూటి తహశీల్దార్ సుధాకర్,ఎంపిడివో మంగమ్మ,పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల-బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై జీనత్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,లబ్ధిదారులు ఉన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు దుస్తులు ఇతర వస్తువులను పొంది విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి కోరారు.మండలంలోని గోపాలపురం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు,ఏక రూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలలో నే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం.రామచంద్రు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొదించుకోవాలి

పుస్తక ప్రదర్శన, ఎగ్జిబిషన్‌ను సందర్శించిన సిపిఎం మండల కమిటీ

నవతెలంగాణ-తొర్రూరు



పుస్తక పఠన ద్వారా అపారమైన జ్ఞానాన్ని పొందవచ్చని సిపిఎం మండల కార్యదర్శి ఎండ యాకోబ్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనులు అన్నారు. నవతెలంగాణ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో తొర్రూరులో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను వారు బుధవారం సందర్శించారు. అనంతరం వారు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య తో కలసి మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగాసినిమాలు, మొబైల్స్ వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులవుతున్నారని, యువత చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా మంచి పుస్తకాలను చదవడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చున్నారు. తొర్రూరులో ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శన ఎగ్జిబిషన్ మరో ఐదురోజులు కొనసాగు తుందని, ఈ ఎగ్జిబిషన్ ను తొర్రూరు డివిజన్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.యాకయ్య, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, సిపిఎం నాయకులు కొమ్మన బోయిన తిరుపతి, కెవిపిఎస్ సభ్యులు డి సోమలింగం, పుస్తక ప్రదర్శన ఎగ్జిబిషన్ తొర్రూరు ఇంచార్జ్ అఖిల్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-మరిపెడ

విద్యుత్తు తీగలు తగిలి దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారులో జరిగింది. మండలంలోని గాలి వారి గూడెం గ్రామానికి చెందిన నాగిపోయిన వెంకన్న యాదవ్ కు చెందిన ఎద్దు రెండు రోజుల క్రితం మేత కోసం వదిలిపెట్టారు. అబ్బాయిపాలెం శివారు దేవుని గుట్ట సమీపాన రావుల వెంకటరెడ్డి రైతు వ్యవసాయ భూమిలో ఎద్దు మృతి చెందింది. ఇటీవల కాలంలో గాలి దుమారానికి కరెంటు పోలు ఒరిగి ఉండడంతో తీగలు కిందికి జారీ ఉన్నాయి, మేత కోసం వెళ్ళిన ఎద్దు విద్యుత్ షాక్ కు గురై మతి చెందినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటన అబ్బాయిపాలెం శివారు దేవుని గుట్ట సమీపాన గత రెండు రోజుల క్రితం జరిగినట్లు అలస్యంగా గుర్తించారు. రైతు ఎందుకోసం వెతుకుతుండగా ఎద్దు చనిపోయి ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దు విలువ సుమారు రూ: 80 వేల రూపాయలు ఉంటుందని రైతు వెంకన్న యాదవ్ తెలిపారు. దాన్ని చూసిన రైతు వెంటనే విద్యుత్, పశు వైద్య అధికారులకు సమాచారం అందించగా పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ పంచనామా నిర్వహించారు.

సహకార రంగాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

సిబ్బందిగా మా వంతు సహకారం చేస్తాం

నవతెలంగాణ-సంగెం

రాష్ట్రంలో సహకార రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ప్రథమ స్థానం నిలుపడానికి మా వంతు కృషిని అందిస్తామని రాష్ట్ర సహకార సంఘాల ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుకు హామీ ఇచ్చారు. నూతనంగా రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మన్‌గా ఎంపికైన రవీందర్‌రావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సహకార సంఘాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం సురేష్ మాట్లాడారు.తమవంతుగా ఎల్లవేళలా సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏరుకల శ్రీనివాస్, మానుకోట జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు అలుగూనురు వెంకటయ్య, జనరల్ సెక్రటరీ చింతకాయల సురేష్ ,కోశాధికారి రాచమళ్ళ రమణాచారి, సభ్యులు మురళి, సుభాష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.





'రాధక్క' ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత విప్లవోద్యమ నాయకురాలు రాధక్క ఆశయాలను కొనసాగించాలని న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన బుధవారం ఖిలా వరంగల్ పడమర కోట తెలంగాణ అమరుల స్తూపం వద్ద న్యూ డెమోక్రసీ నాయకులు రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు గంగుల దయాకర్ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర రావు మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకురాలు, గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి సహచరి రాధక్క మంగళవారం హైదరాబాదులో క్యాన్సర్ వ్యాధితో మతి చెందడం విప్లవోద్యమానికి తీరని లోటని అన్నారు. రాధక్క పాలిటెక్నిక్ విద్య అభ్యసించే క్రమంలోనే విప్లవ భావాలవైపు ఆకర్షితులై స్టూడెంట్ ఫెడరేషన్‌లో పని చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ రమేష్, వేణుగోపాల్, ఆకుల కుమారస్వామి, భైరబోయిన ఐలయ్య, గంద్రాతి హరిబాబు, ఇనుముల కష్ణ, ఎండి అక్బర్, వీరన్న పాల్గొన్నారు.




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్
- కూరగాయల మార్కెట్‌లో గోనె సంచుల పంపిణీ

నవతెలంగాణ కాశిబుగ్గ

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిరి స్వచ్ఛంద సంస్థ వరంగల్ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ అన్నారు. వరంగల్ కూరగాయల మార్కెట్ లో బుధవారం నేషనల్ ఎన్జీవో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో వినియోగదారులకు ఉచితంగా గోనె (గుడ్డ) సంచులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో తమ సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గోనె సంచులు బట్ట సంచులను వాడడం ద్వారా కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రసాద్‌రావు, సెక్షన్ ఆఫీసర్‌రెడ్డి, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ కార్యదర్శి రాము, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సుభాష్, పరుశరాములు, శ్రీనివాస్, కవిత, రమేష్, కుమారస్వామి పాల్గొన్నారు.



దళిత సంఘాల ముసుగులో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

దళిత సంఘాల ముసుగులో తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు క్షమాపణ చెప్పాలని మండల ఎస్సీ,ఎస్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురుకుల విద్యా వ్యవస్థను తొలిగిస్తున్నారని దళిత సంఘాల ముసుగులో తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని బుధవారం మండల కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని విద్యావ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకుని రావాల్సిన అవసరం ఉందన్నారు. గురుకుల విద్యాలయాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, తోడ పుట్టిన వారికి మధ్య కొంత ఎడబాటు వల్ల విద్యార్థులలో కొంత మానసిక ఆందోళనలకు గురవుతున్నారన్నారని చెప్పారు. ఆ రకమైన గ్యాప్ వల్ల వారు విద్యను అభ్యసించే విధానంలో కొంత అవరోధం ఏర్పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించి మాట్లాడిన వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఎస్సీ ఎస్టీ నాయకులు, చల్లా వెంకన్న, సరోజన లచ్చునాయక్, భాస్కర్ నాయక్, వీరన్న నాయక్, నాగయ్య, నరుకుడు రవి, తిరుపతినాయక్, పూలునాయక్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కృష్ణ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ పొంది రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డిచే ప్రశంస పొందిన మడుపోజు భువనకృతిని, ఈ పాఠశాల విద్యార్థి ఐఐటి, జేఈఈ అడ్వాన్స్ 3719ర్యాంక్ పొందిన మంచాల చంద్రదీప్‌ను, నీట్‌లో ర్యాంక్‌లు సాధించిన సింగం మహేశ్వరీ, రత్తపురం స్రవంతిని బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ బండి సుజాత, 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ సన్మానించారు. వీరితో పాటు మేధా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆరు ఏండ్ల ఉచిత కార్పొరేట్ విద్యాకు ఎంపిక ఐన పోరండ్ల సిద్దార్థ, కాసార్ల మనస్విని, వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందచేశారు. పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు గంప అశోక్ కుమార్ పాల్గొన్నారు.

విద్యారంగా పురోభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- రాబోయే రోజుల్లో మరిన్ని మార్పులు
అటవీ శాఖ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతుందని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్‌లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలతో కలిసి మంత్రి సురేఖ జ్యోతి ప్రజ్వలన



చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బడిబాట కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో వసతులు సదుపాయాలతో పాటు బోధనలో విప్లమాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నారని రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యలో మరిన్ని మార్పులు ఉంటాయన్నారు.అమ్మలు భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల అభివద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.

మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఏకరూప దుస్తులు వారితోనే కుట్టించడం జరిగిందన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ పాఠశాలలో రూ.20కోట్ల వ్యయంతో మౌలిక వసతులు కల్పించినట్టు తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మీడబ్బులు మీవద్దే మీపిల్లల భవిష్యత్తు మావద్ద అనే నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ ఏర్పాటుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ అలుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులు నిలబడాలి-విద్యతోనే అంతరాలు పోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి డీఈఓ వాసంతి విద్యాశాఖ అధికారులు, మెప్మా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా మెన్స్ట్రువల్ కప్స్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

టాక్సిస్ షాక్ సిండ్రోమ్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు మెన్స్ట్రువల్ కప్స్ ఎంతగానో దోహదపడుతాయని బాలవికాస ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వసంత అన్నారు. వర్ధన్నపేట కేంద్రంలోని బాలవికాస సెంటర్‌లో బుధవారం మెన్స్ట్రువల్ హెల్త్ అండ్ మెన్స్ట్రువల్ కప్స్ పంపిణీ చేసి వాడకం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బాలవికాస ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వసంత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెన్స్ట్రువల్ కప్స్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రకతికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారం అవుతామని తెలిపారు. బాలవికాస, అమెజాన్ సంస్థ సహకారంతో మెన్స్ట్రువల్‌కప్స్‌ను మహిళలకు, యువతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టాంపాన్, ఇతర న్యాప్కిన్‌ల మాదిరి కాకుండా మెన్స్ట్రువల్ కప్ వాడకం కోసం ఎక్కువ ఖర్చు అయినప్పటికీ మహిళల ఆరోగ్యం దష్ట్యా అమెజాన్ వారి సహకారంతో బాలవికాస వ్యవస్థాపకురాలు బాల థెరిసా జింగ్రాస్ ఈ మహా ఘట్టానికి



శ్రీకారం చుట్టారని తెలిపారు. మెన్స్ట్రువల్ కప్ అనేది ఋతుస్రావం సమయంలో స్త్రీలు వినియోగించే చిన్న సౌకర్యవంతమైన కప్పు, ఋతు రక్తాన్ని సేకరించేందుకు సిలికాన్ లేదా రబ్బర్‌తో తయారు చేయబడిన ఈ కప్పు ఎక్కువ రక్తాన్ని పట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి,బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, అనురాధ, స్వాతి, చందన తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

డీఆర్‌డీవో పీడీ మొగులప్ప

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని డిఆర్డిఓ పీడీ, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప అన్నారు. పాఠశాలల పునర్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పాయం శోభారాణి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో ఆవుల రాములు, సీఎంఓ నరసింహారావు, విద్యాశాఖ మండల నోడల్ అధికారి పోతుగంటి నరసయ్యతో కలిసి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాలకుర్తి ప్రత్యేక అధికారి జయంతి, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ అన్నావజ్జుల నరసింహమూర్తి, బల్లులఉప్పలయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : స్థానిక హరిజన కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కౌన్సిలర్ గదెపాక రామచంద్రం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను, దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు నిర్మాల రాములు అధ్యక్షతన పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ కౌన్సిలర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను, దుస్తులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భావి పౌరులుగా ఎదగాలన్నారు. పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలను, దుస్తులను పంపిణీ చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ బడి పట్ల రోజురోజుకు ఆకర్షణ పెరుగుతోందని, తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సిహెచ్ అరుణ పాల్గొన్నారు.



నీట్ -2024 ప్రవేశ పరీక్షలో జరిగిన...

అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నీట్ ప్రవేశ పరీక్షను మళ్లీ నిర్వహించాలి
కేయూ విద్యార్థి నాయకుడు కొత్తూరి రోహిత్

నవతెలంగాణ -తాడ్వాయి

నీట్- 2024 ప్రవేశ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సిటింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని, నీట్ ప్రవేశ పరీక్షలు మళ్ల నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కొత్తూరు రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు ఈనెల 4వ తేదీన విడుదలైన విషయం మనకు తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 14 కాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు ఈనెల 4న అట్టహాసంగా విడుదల చేయడం అనేక అనుమానాలకు దారితిస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ఒక సమాధానంకు నాలుగు మార్కులు, ఒక తప్పు సమాధానానికి నాలుగు మార్కులతో పాటు ఒక్క మార్కు నెగటివ్ ఉంటుంది. కానీ, ఇందులో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయాని కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయాని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడుగుతుంటే యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు ధూళిపెసుకునే ప్రయత్నం చేస్తూ దాటివేసే ధోరణిలో ఉందని ఆరోపించారు. గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజీ నియమ నిబంధనలలో లేకున్న ఎలా కలిపారని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికే విడుదలైన పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో రాసిన విద్యార్థిలకు వరుసగా ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపుతుందన్నారు. ఒకపక్క



ప్రవేశ పరీక్ష పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం అలాగే ఎన్టీఏ విచారణ చేపట్టకుండా,విద్యార్థులకు అన్యాయం చేస్తుందని, అలాగే కోన్ని చోట్ల జరిగిన మాల్ ప్రాక్టీస్ వలన చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. రాష్ట్ర స్థాయిలలో జరిగే ప్రవేశ పరీక్షలలో అవినీతి జరుగుతుందిని, ఈ అవినీతిని అరికట్టాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఒకటే పరీక్ష ఉండటం వలన అవినీతిని అరికట్టవచ్చనే ఉద్దేశంతో చేపట్టిన నీట్ యూజీ పరీక్షలలో సైతం అవినీతి, అక్రమాలు జరగడం ప్రభుత్వల చేతకానితనానికి నిదర్శనం అని, అలాగే నీట్ ప్రవేశ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్ లలో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాది రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అక్రమాలపై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి తీసుకుని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు.

ఫ్లెక్సీ చించివేతపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య పేరిట ఇటీవల ఆయన అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా.. గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు. ఈ విషయమై ఆ పార్టీ నాయకులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలను చింపిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటివి మళ్లీ పురావతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేష్ నాయక్, అంబటి కిషన్ రాజ్, జీడి ప్రసాద్, సంపత్, యాదగిరి, వెంకటేష్, నీరటి రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.





మైక్‌సెట్ బహూకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన కల్లెపు రమేష్ స్థానిక ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహుకరించినట్లు బుధవారం తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో 1991-92 చెందిన విద్యార్థులు కలిసి చదువుకొని తోటి స్నేహితుడు అనారోగ్యంతో మతి చెందిన కోమటి రమేష్ కుటుంబానికి రూ.23వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం చంద్రమౌళి, ఈగ సుధాకర్, దుబ్బాల శ్రీనివాస్, టీపీ రాజు, సంపత్, కుల్ల గోవర్ధన్, కోనూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



గుడి నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో శ్రీ భక్త అంజనేయస్వామి గుడి నిర్మాణం కోసం బుధవారం గ్రామానికి చెందిన వక్కల రేణుక-రాజు 10,016, అదే గ్రామానికి చెందిన దుడ్డు అనిత-మహేందర్ దంపతులు రూ.లు 11016, కాగితాల సునీత-రమేష్ దంపతులు రూ.4016 విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో గూడ నరేందర్ పాల్గొన్నారు.



తొలి రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు పంపిణీ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందినీ వర్ధన్న ఎట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పున ప్రారంభోత్సవ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థి విద్యార్థినీలకు దుస్తులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు జెడ్పిటిసి బానోతు సింగులాల్, ఎంపీటీసీలు రాజు, బొట్ల మహేంద్ర టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు జడ్పీ కో ఆప్షన్ సర్వర్ ఎస్ఎంసి చైర్మన్ గీత, ఎంఎన్ఓ లింగారెడ్డి పాల్గొన్నారు.